జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 278 విశాఖపట్నం | సోమవారం 05 జూన్2023 | 8 పేజీలు | వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.


## ఒడిశా ప్రమాదంపై సీబీఐ విచారణకు రైల్వే బోర్డు సిఫారసు : రైల్వే మంత్రి



ఒడిశా రైలు ప్రమాదం ఘటనను సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ విచారణకు రైల్వే బోర్డు సిఫారసు చేసిందని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆదివారం తెలిపారు. భువనేశ్వర్‌లో విలేకరులతో మాట్లాడుతూ అశ్విని వైష్ణవ్ మీడియా సమావేశం నిర్వహించారు. రైల్వే బోర్డు మొత్తం కేసును పూర్తిస్థాయి దర్యాప్తు కోసం సీబీఐకి సిఫారసు చేస్తోందన్నారు. అన్నింటిని దృష్టిలో పెట్టుకొని.. ఇప్పటి వరకు ఎలాంటి పరిపాలనాపరమైన సమాచారం వచ్చినా దర్యాప్తును సీబీఐతో జరపాలని బోర్డు నిర్ణయించిందని వివరించారు.అయితే, ప్రమాదానికి మూల కారణాన్ని, దానికి బాధ్యులైన 'నేరస్తులను' గుర్తించామన్న ఆయన.. కొద్ది గంటల్లోపే సీబీఐకి సిఫారసు చేస్తున్నట్లు తెలుపుడం గమనార్హం. ఇంకా ఆయన మాట్లాడుతూ.. సంఘటనా స్థలంలో సహాయక కార్యక్రమాలు పూరయ్యాయన్నారు. సంఘటనా స్థలంలో పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. రైల్వే ట్రాక్‌కు సంబంధించిన పనులు పూర్తయ్యాయని, ఓవర్‌హెడ్ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. బాధితులకు ఆసుపత్రుల్లో చికిత్స కొనసాగుతుందన్నారు.

# ఒడిశా రైలు ప్రమాదంపై జగన్ సమీక్ష..

## మరణించిన ఏపీ వాసులకు రూ. 10 లక్షల పరిహారం



అమరావతి: ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాద సంఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బాధితులకు అండగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీకి చెందిన వాళ్లు మరణిస్తే కుటుంబానికి రూ. 10 లక్షలు పరిహారం అందించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డవారికి రూ. 5 లక్షలు, స్వల్పంగా గాయపడ్డవారికి రూ.లక్ష పరిహారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం ప్రకటించిన పరిహారానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందించనుంది.ఇదిలా ఉంటే రైలు ప్రమాదంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఒక వ్యక్తి మృతి చెందినట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు. ఇక బాలాసోర్ పరిస్థితులను మంత్రి అమర్నాథ్ సీఎం జగన్‌కు వివరించారు. అలాగే మంత్రి బొత్స సత్యనారాయణ పరిస్థితులను విశాఖ నుంచి పర్యవేక్షిస్తున్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. ఈ ప్రమాదంలో ఏపీకి చెందిన ప్రయాణీకులను 695 మందిని గుర్తించామన్నారు. 553 మంది సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు.కోరమండల్ రైలులో 480 మంది, యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్‌లో 211 మంది ప్రయాణించారు. 22 మంది గాయపడ్డారు. 92 మంది రైలు ప్రయాణం చేయలేదని చెప్ఉపకొచ్చారు. ఇంకా 25 మంది కాంటాక్ట్‌లోకి రాలేదన్న మంత్రి.. గాయపడిన వారికి ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నామని తెలిపారు. విశాఖ ఆసుపత్రిలో ఐదుగురికి చికిత్స అందిస్తున్నామని, స్వల్ప గాయాలైన 11 మందికి చికిత్స అందించి పంపించామని వివరించారు.

## అన్ని రాష్ట్రాల్లో కర్ణాటక ఫలితాలే: రాహుల్ గాంధీ



వాషింగ్టన్ : తెలంగాణ సహా అన్ని రాష్ట్రాల్లోనూ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే పున రావృతం అవుతాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ అమెరి కాలో పర్యటిస్తున్న సంగతి తెలి సిందే. శాన్‌ఫ్రాన్సిస్కో, వాషింగ్ట న్‌లలో పర్యటించిన ఆయన న్యూయార్క్ చేరుకున్నారు. ఆదివారం మన్‌హట్టన్‌లోని జావిట్స్ సెంటర్‌లో కమ్యూనిటీ ర్యాలీలో పాల్గొననున్నారు. శనివారం న్యూయార్క్ నగరంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్-యుఎస్ఎ నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగించారు .కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే ఇతర రాష్ట్రాల్లో పునరావృతమవుతాయని, తెలంగాణ సహా అన్ని రాష్ట్రాల్లో బిజెపిని తుడచి పెడతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక్కటే కాదని యావత్ దేశం విద్వేషపూరిత సిద్ధాంతాలను ఓడించేందుకు సిద్ధమైందని అన్నారు.కర్ణాటకలో గెలిచేందుకు బిజెపి అన్ని శక్తులను ఒడ్డి పోరాడిందని రాహుల్ గాంధీ అన్నారు. కర్ణాటకలో బిజెపి మీడియాను, నగదును, ప్రభుత్వాన్ని అన్నింటినీ వినియోగించిందని.. అయినప్పటికీ ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ ఘన విజయం సాధించిందని వెల్లడించారు. తెలంగాణలోనూ అదే జరుగుతుందని, రాబోయే ఎన్నికల తర్వాత తెలంగాణలో బిజెపి గుర్తించడం కష్టమని వ్యాఖ్యానించారు. ఈ ఏడాది తెలంగాణతో పాటు రాజస్తాన్, ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్ లోనూ బిజెపి కనిపించకుండా పోతుందని అన్నారు. బిజెపి విద్వేష రాజకీయాలతో ముందకెళ్లలేమని దేశ ప్రజలు గుర్తించడమే ఇందుకు కారణమని అన్నారు. 2024 ఎన్నికల్లో బిజెపిని ఓడిస్తామని అన్నారు. ప్రతిపక్షాలన్నీ ఏకమయ్యుమయ్యాని స్పష్టం చేశారు. బిజెపి విభజన రాజకీయాలు ఒకవైపు, కాంగ్రెస్ ప్రేమపూర్వక సిద్ధాంతం ప్రజల ముందున్నాయని వ్యాఖ్యానించారు.

# మణిపూర్‌లో జనజీవనం అస్తవ్యస్తం..

## నిత్యవసరాల ధరలకు రెక్కలు, లీటరు పెట్రోలు రూ.200



ఇంఫాల్: హింసాత్మక సంఘటనలతో అట్టుడుకుతున్న బీజేపీ పాలిత మణిపూర్‌లో జనజీవనం అస్తవ్యస్తమైంది. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. అన్ని ధరలు రెట్టింపు అయ్యాయి. పెట్రోల్ బంకుల వద్ద వాహనాలతో జనం బారులు తీరుతున్నారు. దీంతో బ్లాక్ మార్కెట్‌లో లీటరు పెట్రోల్ రూ. 200కు అమ్ముతున్నారు. ఏటీఎంలో డబ్బులు, అవసరమైన మందులు కూడా ప్రజలకు అందుబాటులో లేవు. కర్ఫ్యూను కొన్ని గంటలపాటు సడలిస్తుండటంతో ప్రతి రోజూ షాపులను కేవలం కొన్ని గంటలు మాత్రమే తెరుస్తున్నారు. దీంతో నిత్యవసరాల కొనుగోలుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కాగా, మణిపూర్‌లో రెండు వర్గాల మధ్య జరుగుతున్న హింసాత్మక దాడుల నేపథ్యంలో జాతీయ రహదారులను మూసివేశారు. దీంతో వస్తువుల రవాణా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో అన్ని ధరలకు రెక్కలు వచ్చాయి. బ్లాక్ మార్కెటింగ్ బాగా పెరిగింది. నిత్యవసరాల ధరలు రెట్టింపు అయ్యాయి. గతంలో కిలో బియ్యం ధర సగటున రూ. 30 ఉండగా ప్రస్తుతం రూ. 60కు చేరింది. కూరగాయల ధరలు కూడా ఆకాశాన్నంటాయి. గతంలో ఉల్లిపాయల ధర కిలో రూ. 35 ఉండగా ప్రస్తుతం రూ. 70కు పెరిగింది. బంగాళదుంపల ధర కిలో రూ. 15 నుంచి రూ. 40కు, గుడ్డు ధర రూ. 6 నుంచి రూ. 10కి పెరిగాయి. వంట నూనె ధరలు కూడా రూ. 220 నుంచి రూ. 250-రూ. 280కు ఎగబాకాయి.మరోవైపు బంకుల్లో పెట్రోల్ కొరత ఏర్పడింది. దీంతో ప్రజలు బ్లాక్‌లో లీటరు పెట్రోల్‌ను రూ. 200కు కొనుగోలు చేస్తున్నారు. తెరిచి ఉంచిన కొన్ని పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు భారీగా క్యూ కడుతున్నారు. అలాగే అత్యవసరమైన మందులు కూడా అందుబాటులో లేవు. ఏటీఎం యంత్రాల్లో డబ్బులు ఉండటం లేదు. బ్యాంకులను కూడా మూసివేశారు. అదే సమయంలో రూ. 2,000 నోట్ల చెలామణిని ఆర్బీఐ నిలిపివేసింది. దీంతో కనీసం నిత్యవసరాలు కొనేందుకు కూడా చేతిలో చిల్లిగవ్వ లేక బీజేపీ పాలిత మణిపూర్ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

## జగన్‌ను కాలర్ పట్టుకుని నిలదీయండి: లోకేశ్

మైదుకూరు: సీఎం జగన్ కాలర్ పట్టుకుని నిలదీయాలని టీడీపీ నేత నారా లోకేశ్ పిలుపునిచ్చారు. "సీఎం సొంత జిల్లా అంటే ఎలా ఉండాలి, అభివృద్ధి చెందాలి. కేవలం జయంతి, వర్ధంతికి తప్ప కడప జగన్‌కు గుర్తుకు రావడం లేదు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుని పోతే బాధితులకు పరిహారం అందలేదు. 2014 ఎన్నికల్లో టీడీపీ ఒక్క సీటు గెలిపించి ఇచ్చినా అభివృద్ధి చేసి చూపాం. పులివెందులకు నీళ్లిచ్చాం. కుప్పంలో చంద్రబాబు ఇల్లు కట్టుకునేందుకు దరఖాస్తు చేసుకుంటే ఆరునెలలుగా అనుమతే ఇవ్వలేదు. మా పాలనలో ఎక్కడా వివక్ష చూపలేదు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాల్లో కనీసం రెండు ఎంపీ, 7 అసెంబ్లీ సీట్లు గెలిపించండి, అభివృద్ధి చేసి చూపిస్తం, చేయకపోతే కాలరు పట్టుకుని నన్ను నిలదీయండి, జగన్ మాదిరి ముఖ్యమంత్రిని కాల్చేయండి, ఉరి తీయండి అనను ఎందుకంటే సీఎం పదవికి నేను గౌరవమిస్తాను కానీ జగన్‌కు గౌరవమివ్వను.

# సోనియా, రాహుల్ వారించడంతో తలవంచా: డీకే శివకుమార్



బెంగళూర్ : కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం అనంతరం సిద్ధరామయ్యకు పార్టీ హైకమాండ్ సీఎం పదవిని కట్టబెట్టడం, డిప్యూటీ సీఎం పదవికి డీకే శివకుమార్ అంగీకరించడంపై ఎట్టకేలకు సీనియర్ నేత పెదవివిప్పారు. రామనగరలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి డీకే శివకుమార్ మాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచన మేరకు సీఎం కావాలనే తన ఆకాంక్షను విడిచిపెట్టానని చెప్పుకొచ్చారు.నన్ను ముఖ్యమంత్రిని చేసేందుకు మీరంతా పెద్దసంఖ్యలో నాకు ఓట్లు వేశారు. కానీ హైకమాండ్ మరో నిర్ణయం తీసుకుంది. అగ్ర నేతలు సోనియా, రాహుల్, ఖర్గేలు ఇచ్చిన సూచనకు నేను తలవంచానని డీకే పేర్కొన్నారు. తానిప్పుడు మరింత సహనంతో వేచిచూడాల్సి ఉందని, అయితే మీ ఆకాంక్షలు మాత్రం వృధా కావని స్పష్టం చేశారు.మే 10న జరిగిన కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో పాలక బీజేపీని మట్టికరిపించి కాంగ్రెస్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇక సీఎం పదవికి సిద్ధరామయ్య, డీకే శివకుమార్ పోటీ పడటంతో ప్రతిష్టంభనను తొలగించేందుకు కాంగ్రెస్ హైకమాండ్ నాలుగు రోజుల తీవ్ర తర్జనభర్జనల అనంతరం సిద్ధరామయ్యవైపు మొగ్గుచూపింది. పవర్ షేరింగ్ ఫార్ములాను ప్రతిపాదించి డీకే శివకుమార్‌ను డిప్యూటీ సీఎం పదవిని అంగీకరించేలా ఒప్పించింది. పవర్ షేరింగ్ ఫార్ములాలో భాగంగా రెండేండ్ల తర్వాత డీకే శివకుమార్ కర్నాటక సీఎం పదవిని చేపట్టనున్నట్టు సమాచారం.

# నిర్మాణంలో ఉండగానే కూలిపోయిన కేబుల్ బ్రిడ్జి..



బిహార్ భాగల్‌పూర్‌లో నిర్మాణంలో ఉన్న కేబుల్ వంతెన కూలిపోయింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే, ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని అధికారులు పేర్కొన్నారు. ఖగారియాలో రూ. 1,717 కోట్లతో వంతెనను నిర్మిస్తుండగా.. ఆదివారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా రెండు భాగాలుగా విడిపోయి నీటిలో పడిపోయింది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ విచారణకు ఆదేశించారు. వంతెన కూలిపోవడానికి గల కారణాలను గుర్తించాలని 'పుల్ నిర్మాణ్ నిగమ్'కు సూచించారు.


జై భీమ్

మీరేంతో మీకంత - మేమేంతో మాకంత

రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన
ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు

అందువల్ల

అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే...
అంబేడ్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన
రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా
విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల
తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న
1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు

మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com
వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా ?

శివ భాగ్యరావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

## జగనన్న ఇళ్ల కాలనీలపై తులసిరెడ్డి విమర్శలు



అమరావతి: జగనన్న ఇళ్ల కాలనీలపై కాంగ్రెస్ సీనియర్ నేత తులసిరెడ్డి విమర్శలు గుప్పించారు. వైసీపీ పాలనలో ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతోందన్నారు. పులివెందుల నియోజకవర్గంలో 18,186 ఇళ్లు మంజూరు కాగా.. 3,289 ఇళ్లు మాత్రవే పూర్తి అయ్యాయని మండిపడ్డారు. కడప జిల్లాలో 96,368 ఇళ్లు మంజూరు కాగా.. 18,996 ఇళ్లు మాత్రమే పూర్తి అయ్యాయన్నారు. దళారీల జోక్యంతో లబ్ధిదారులు నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనిట్ కాస్ట్ రూ.1.80 లక్షలు ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. రూ.5 లక్షల నుంచి రూ.7.5 లక్షల వరకు వ్యయం అవుతోందన్నారు.

## కెకెఎం ట్రస్ట్ అధినేత డాక్టర్ కుసుమ భోగరాజుకు పితృవియోగం

**కుసుమ ఆంజనేయులు మృతి పట్ల పలువురు సంతాపం**





పెనుమంట్ర 4 జూన్ ప్రజా పాలన ప్రతినిధిమండలంలోని పంచ గ్రామాల పరిధిలో నెగ్గిపూడి శివారు వనంపల్లి గ్రామవాసి కుసుమ ఆంజనేయులు (82) ఆకస్మికంగా శనివారం సాయంత్రం కొద్దిపాటి అస్వస్థతతో కన్నుమూయడం పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.లిఅంత పెద్ద మనిషి అయినా చిన్న పిల్లలను కూడా తనదైన శైలిలో మర్యాదపూర్వకంగా పలకరించేవారు. నిత్యం వైట్ అండ్ వైట్ ఆహార్యంతో రాజసంగా ఆత్మవిశ్వాసంగా కనిపించే వారని సత్తి సుబ్బన్న రెడ్డి అన్నారు.కుమారుడు డా.కుసుమ భోగరాజు దళిత భావజాలాలతో, ఆదర్శ ఫౌండేషన్ స్థాపించి,తన తల్లి పేరుతో కుసుమ కమలరత్నం మెమోరియల్ ట్రస్ట్ ద్వారా విస్తృతంగాకూకట్‌పల్లి, మియాపూర్, చందానగర్ పరిసరాల్లో హోంలెస్ చిల్డ్రన్,హోంలెస్ సీనియర్ సిటిజన్స్ వుండే ఛారిటీ హోమ్స్ అన్నింటిలో సేవా కార్యక్రమాలు విరివిగా చేస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర దళిత నాయకులు ఉన్నమట్ల మునిబాబు,కారెం సింహాచలం,సోడగిరి నాగేశ్వరరావు,వసంతాడ నాగేశ్వరరావు,మాల మహానాడు ప్రధాన కార్యదర్శి సంజీవరావు,నరసాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్తి సుబ్బన్నరెడ్డి,కర్రీ కృష్ణారెడ్డి,యన్సీసీ నాయకులు గుత్తుల సాల్మన్ దొర,ఆనందరాజు,జాన్సన్,విశ్వాసరావు,రైతు నాయకులు సత్తి వెంకటరెడ్డి,వైఎస్ఆర్సిపి మాజీ మండల కన్వీనర్ విష్ణుకుమార్ రెడ్డి,శెట్టిబలిజ సంఘ పెద్దలు,గ్రామస్తులు తదితరులు ఆదివారం ఉదయం వారి స్వగృహం నందు ఆంజనేయులు కుటుంబసభ్యులను పరామర్శించి,సంతాపం తెలిపి,పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం వనంపల్లి సమాధుల తోటలో భూస్థాపన నిర్వహించారు.

# త్వరలో పార్స్ మేనిఫెస్టో...

**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు..**






విశాఖపట్నం(ప్రజాపాలన ప్రతినిధి): పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి మేనిఫెస్టో త్వరలో ప్రకటించనున్నట్లు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు తెలిపారు.విశాఖపట్టణం లో ఆదివారం స్నేహ కార్యాలయము లో ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యుడు,ప్రముఖ న్యాయవాది బైపా అరుణ్ కుమార్ , న్యాయవాది కదిరి రాము, సీనియర్ న్యాయవాది పైల శ్రీనివాసరావు స్నేహ కార్యాలయం నందు స్నేహ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ కె . శివ భాగ్య రావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె శివ భాగ్య రావు మాట్లాడుతూ సుమారు 23 సంవత్సరాలకు పైబడి స్నేహ ఆర్గనైజేషన్ ను నిర్విఘ్నంగా నడిపిస్తూ ప్రస్తుతం పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి యొక్క విధివిధానాలు ఆశయాలు రాబోయే పార్టీ గురించి వివరిస్తూ పార్టీ మేనిఫెస్టో గురించి, మాస్టర్ కి టీవీ ఛానల్ ప్రస్తుతం కేబుల్ నెట్వర్క్ పరిధిలో ఉన్నటువంటి ఛానల్ ను సాటిలైట్ ఛానల్ గా తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుచున్నాయని దీనికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్నేహఆర్గనైజేషన్ సి ఈ ఒ అల్లాడి పున్నారావు, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను నిలువునా దోచుకుంటున్న జగన్ ప్రభుత్వం: ముద్దరబోయిన



నూజివీడు, జూన్ 04, ప్రజాపాలనప్రతినిధి: రాష్ట్రంలో ప్రస్తుతం దళారి ప్రభుత్వం రాజ్యం మేలుతోందని ఇలాంటి ప్రభుత్వాన్ని చరిత్రలో మరెక్కడా చూడలేదని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు విమర్శించారు. నూజివీడు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ముద్దరబోయిన ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు తిలోదకాలు ఇచ్చి రైతులకు అందుతున్న పథకాలలో జగన్ రెడ్డి భారీ కోతలు విధించడమేగాక, రైతులు పండించిన పంటలతో వ్యాపారం చేస్తూ దళారి అవతారం ఎత్తరన్నారు. గత టిడిపి ప్రభుత్వం రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా ఐదు సంవత్సరాలలో లక్ష 30 వేల వరకు ప్రయోజనం కల్పించేదన్నారు. అయితే జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక రైతు రుణమాఫీ రద్దుచేసి తన ఎన్నికల హామీని సైతం పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వ నిధులతో కలిపి కేవలం సంవత్సరానికి 13,500 రూపాయలు మాత్రమే రైతులకు అందిస్తుందన్నారు. ఫలితంగా ఈ ఐదు సంవత్సరాలలో ఒక్కో రైతుకు 30,000 రూపాయలు వరకు నష్టం చేకురుతుందన్నారు. అదే కాగా పంటల బీమా ప్రీమియంలు చెల్లించక పోవడం వలన రైతులు పంటలు నష్టపోయినా నష్టపరిహారం అందని పరిస్థితి ఉందన్నారు. టిడిపి ప్రభుత్వం మూడు లక్షల రూపాయల వరకు పంట రుణాలు పావలా వడ్డీకి ఇస్తే ఈ ప్రభుత్వం దానిని అమలు చేయడం లేదన్నారు. కేవలం లక్ష రూపాయల వరకు పావలా వడ్డీ అది ముందుగా వడ్డీ చెల్లించిన వారికి మాత్రమే అమలవుతుందన్నారు. ఇక గత ప్రభుత్వంలో మూడు లక్షల వరకు రుణం తీసుకున్న వారు సంవత్సరానికి 6,000 వడ్డీ చెల్లిస్తే సరిపోయేదని కానీ ఈ ప్రభుత్వం వచ్చాక దాదాపు 21 వేల వరకు వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జగన్ రెడ్డి రైతుకు మేలు చేస్తానంటూ రైతును దగా చేశారని ఈ సందర్భంగా ముద్దరబోయిన విమర్శించారు. తిరిగి వ్యవసాయం పండుగ వాతావరణంలో సాగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని, అన్నదాత పథకాన్ని ఆచరణలోకి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నూజివీడు మండల టిడిపి అధ్యక్షులు ముసునూరు రాజా, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి, ఏలూరు పార్లమెంట్ తెలుగురైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, నూజివీడు మండల క్లస్టర్ ఇంచార్జ్ యనమదల సత్యనారాయణ, సాదం ఏడుకొండలు, వాకా రాజ్ కుమార్, సయ్యద్ ఇబ్రహీం, యార్లగడ్డ ప్రసాద్, షేక్ సుభాని, తెలుగురైతు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఏపీలో పెరిగిన అండర్ గ్రౌండ్ వాటర్



విజయవాడ, జూన్ 4: ప్రస్తుత నీటి సంవత్సరంలో రాష్ట్రంలో భూగర్భజలాల్లో 650.22 టీఎంసీలు మిగిలాయి. నీటి సంవత్సరం జూన్ 1తో ప్రారంభమై మరుసటి ఏడాది మే 31తో ముగుస్తుంది. ప్రస్తుత అంటే 2022?23 నీటి సంవత్సరం మరో మూడురోజుల్లో ముగియనుంది. రాష్ట్రంలో ప్రస్తుత నీటి సంవత్సరంలో నైరుతి, ఈశాన్య రుతుపవనాల ప్రభావం వల్ల సగటున 967 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 1,046.9 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.వర్షాలు సమృద్ధిగా కురవడం.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలసంరక్షణ చర్యల వల్ల రికార్డు స్థాయిలో వర్షపు నీరు భూగర్భంలోకి ఇంకింది. భూగర్భజలాలు 961.42 టీఎంసీలయ్యాయి. ఇందులో సాగు, తాగు, గృహ తదితర అవసరాలకు 913.35 టీఎంసీలు వినియోగించుకోవడానికి వీలుందని భూగర్భజలవనరుల అధికారులు లెక్కగట్టారు.కానీ నీటి సంవత్సరం ముగింపు దశకు చేరుకునేటప్పటికి అంటే ఆదివారానికి కేవలం 263.13 టీఎంసీల భూగర్భజలాలను మాత్రమే ప్రజలు వినియోగించుకున్నారు. దీంతో భూగర్భజలాల్లో 650.22 టీఎంసీలు మిగిలాయి. జలసంరక్షణ చర్యల ద్వారా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భంలోకి ఇంకేలా చేసి, భూగర్భజలాలను పెంచడంతోపాటు వాటిని పొదుపుగా వినియోగించుకోవడం ద్వారా భూగర్భజలాల పరిరక్షణలో మన రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని అధికారవర్గాలు తెలిపాయి. అక్టోబర్ ఆఖరుకు వర్షాకాలం ముగిసిన తరువాత నవంబర్‌లో రాష్ట్రంలో భూగర్భజలాలు సగటున 6.13 మీటర్లలో లభ్యమయ్యేవి. రాష్ట్రంలో 15 లక్షల వ్యవసాయ బోరుబావులను భూగర్భజలవనరుల శాఖ జియోట్యాగింగ్ చేసింది.వాటికి అదనంగా మరో లక్షకుపైగా వ్యవసాయ బోరుబావులు ఉంటాయని అంచనా. భూగర్భజలమట్టాన్ని 1,806 పిజియోమీటర్ల ద్వారా భూగర్భజలవనరుల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు లెక్కిస్తూ పర్యవేక్షిస్తున్నారు. రబీలో, వేసవిలో సాగు, తాగు, గృహ అవసరాల కోసం బోరుబావుల నుంచి భారీ ఎత్తున ప్రజలు నీటిని తోడేశారు.తూర్పుగోదావరి జిల్లాలో అత్యధికంగా 3.95 మీటర్ల మేర భూగర్భజలాలను తోడేయగా, నెల్లూరు జిల్లాలో అత్యల్పంగా 0.37 మీటర్ల మేర భూగర్భజలాలను వినియోగించుకున్నారు. వర్షాభావ ప్రాంతాలైన అనంతపురం జిల్లాలో 2.79, శ్రీసత్యసాయి జిల్లాలో 3.29 మీటర్ల మేర రబీలో భూగర్భజలాలను వినియోగించుకున్నారు. నవంబర్ నుంచి మే వరకు సగటున 2.54 మీటర్ల మేర భూగర్భజలాలను వాడుకోవడంతో భూగర్భజలమట్టం 8.67 మీటర్లకు పడిపోయింది. నీటి సంవత్సరం ముగిసేటప్పటికి రాష్ట్రంలో సగటున 8.67 మీటర్లలో భూగర్భజలాలు లభ్యమవుతున్నాయి. బాపట్ల జిల్లాలో కనిష్ఠంగా 3.59 మీటర్లలోనే భూగర్భజలాలు లభ్యమవుతుండగా.. ఏలూరు జిల్లాలో గరిష్ఠంగా 20.95 మీటర్ల లోతుకు వెళ్తేగానీ భూగర్భజలాలు దొరకని పరిస్థితి.వర్షాభావ ప్రాంతాలైన అనంతపురం జిల్లాలో 7.84, శ్రీసత్యసాయి జిల్లాలో 8.35 మీటర్లలోనే భూగర్భజలాలు లభ్యమవుతుండటం గమనార్హం. జూన్ 1 నుంచి కొత్త నీటి సంవత్సరం 2023?24 ప్రారంభమవుతుంది. గతేడాదిలానే ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్న వాతావరణశాఖ అంచనాల నేపథ్యంలో.. భూగర్భజలాలు పుష్కలంగా పెరిగే అవకాశం ఉందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి.

# తెలుగుదేశం పార్టీతోనే రైతు రాజ్యం సాధ్యం..

## టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, జూన్ 04, ప్రజాపాలన : రానున్నది తెలుగు దేశం ప్రభుత్వమేనని, తెలుగు దేశం పార్టీతోనే, రైతు రాజ్యం సాధ్యమవుతుంద ని, తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నా రు. ఏరువాక పౌర్ణమి సందర్భం గా, రైతు సోదరులకు శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రైతు లకు స్వర్ణయుగం అన్నారు. గత నాలుగేళ్లుగా అన్నదాతలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి పాలనలో ఒక్కో రైతు కుటుంబం పై సగటున, రూ.2,45,554/-లు అప్పు ఉన్నట్లు, జాతీయ గణాంక సర్వేలో వెల్లడైందన్నారు. జగన్ రెడ్డి పాలన లో, రైతు అప్పు తో దేశంలోనే మొదటిస్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థా నంలో ఉన్నామని, ఎక్కువ అప్పులున్న రైతు కుటుంబాల్లో మొదటిస్థానం మనదేనన్నారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో, అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారన్నా రు. రాష్ట్రంలో మూడు వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఆయన పేర్కొన్నారు. రైతు ఆత్మహత్య ల్లో, దేశంలోనే ఏపీ మూడవ స్థానంలో ఉందన్నారు. కౌలు రైతు ఆత్మహత్యల్లో రెండవ స్థానంలో ఉందన్నారు.

**సంక్షోభంలో వ్యవసాయం**

నేడు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతు భరోసా, పంట నష్ట పరిహారం, సున్నా వడ్డీ రుణా లు, ధాన్యం కొనుగోళ్లు, రైతు లకు యంత్రపరికరాల పంపిణీ లో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు.రైతు భరోసాను రైతు దగా చేశారు. మోటార్లకు మీటర్లు పెడుతూ, రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నారని మండిపడ్డారు.

**ఆర్భాటమే..అంతా మోసమే.**

రైతాంగానికి రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, రూ.4వేల కోట్లతో, ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు చేస్తామంటూ, చెప్పిన ముఖ్యమంత్రి రైతు లను నిలువునా, మోసం చేశా రని ఆరోపించారు. ఆర్బీకేల పేరుతో ఆర్భాటమే తప్ప.. రైతులకు ఒరిగింది ఏమీ లేద న్నారు. దీంతో వ్యవసాయం గిట్టుబాటు, కాక క్రాప్ హాలి డేలు ప్రకటిస్తున్నారని,జగన్ వచ్చిన తర్వాత పాత పథకా లకే కొన్నిటికి పేర్లు మార్చారన్నారు. అన్నదాతలను చంద్రన్న అమలుచేసిన అనేక పథకాల ను రద్దు చేశారని గుర్తు చేశా రు.చంద్రన్న పాలనలో వ్యవ సాయ రంగంలో, సగటున 11 శాతం వృద్ధిరేటు సాధించడం జరిగిందన్నారు.పట్టిసీమ ద్వారా గోదావరి-కృష్ణా నదుల అనుసంధానంచేశామన్నారు. రాష్ట్ర స్థూల విలువలో మత్స్య రంగం వా టా 4.3 శాతం నుంచి 7.4 శాతానికి పెంచారని, రాయలసీమను ఉద్యాన హబ్ గా మార్చారన్నారు.



**రైతు భరోసా ఏది?**

ప్రతి రైతు కుటుంబానికి, ఏడాదికి రూ.13,500/-లు చొప్పున ఐదేళ్లలో రూ.67,500/-లు ఇస్తామని హామీ ఇచ్చి, రూ.37,500/-లు మాత్ర మే చెల్లిస్తున్నారన్నారు. ఒక్కో రైతుకు రూ.30వేలు నష్టం అన్నారు. 64 లక్షల మందికి, రైతులకు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి, 51 లక్షలకు కుదించారన్నారు. 15.36 లక్షల మంది కౌలు రైతులకు భరోసా ఇస్తామని చెప్పి లక్షకు కుదించారని, రైతులకు కులాలు ఆపాదించిన చరిత్ర జగన్ రెడ్డిదేనన్నారు.

**రద్దుల ముఖ్యమంత్రి జగన్.**

చంద్రన్న పాలనలో ఒక్క రైతు రుణమాఫీ, అన్నదాత, సుఖీ భవ పథకాల ద్వారానే సుమా రు రూ.21 వేల కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి అధికారంలో వచ్చిన తర్వాత, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ రద్దు చేశారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయి ఉంటే, 4,5 విడతల రుణమాఫీ కింద ఒక్కొక్క రైతుకు రూ.40వేలు, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.15 వేలు చొప్పున, రూ.75 వేలు కలుపుకుని,మొత్తం ఐదేళ్లలో రు.1,15,000/-ల వరకు వచ్చిఉండేవని,జగన్ ఇస్తోంది ఐదేళ్లలో కేవలం రూ.37,500/-లు మాత్రమేఅన్నారు.

**అమలు కాని హామీలు**

చిన్న, సన్నకారు రైతులకు 90శాతం, ఎస్సీ, ఎస్టీలకు నూరు శాతం, సబ్సీడీతో చంద్రన్న ప్రభుత్వం ఇచ్చిన డ్రిప్, స్ప్రింక్లర్లను రద్దు చేసి, వాణి జ్య పంటల రైతులకు జగన్ రెడ్డి ద్రోహం చేశారని పేర్కొన్నారు. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చి, మాట తప్పి నేడు ఆక్వా, నాన్ ఆక్వా జోన్ గా విడదీసి యూనిట్ విద్యుత్ ఛార్జీ రూ.5.85 వరకు వసూలు చేస్తూ ఆక్వారంగాన్ని దెబ్బ తీశారని చెప్పారు.చంద్రన్న రైతు రథం ద్వారా 23,881 ట్రాక్టర్లు ఇవ్వగా, జగన్ రెడ్డి ఇచ్చింది కేవలం 6,300 మాత్రమేన్నారు. సూక్ష్మ పోష కాల పంపిణీలో విఫలమయ్యారని విత్తనాలు, ఎరువుల కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారని పేర్కొన్నారు.ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.7 లక్షల పరిహారం ఇస్తామని చెప్పి అరకొరగా సాయం చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు.

**మాటలకే పరిమితం**

రైతులకు ఉచితంగా బోర్లు వేయిస్తామని చెప్పి చేతులెత్తేశారన్నారు. హామీ ప్రకారం ప్రతి నియోజకవర్గంలో శీతల గిడ్డంగులు, గోదాములు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు.జగన్ రెడ్డి అసమర్థ విధానాలతో, అన్నదాతలు సంక్షోభంలో కూరుకుపోగా.. వ్యవసాయ రంగంలో 20.72శాతం వృద్ధి రేటు నమోదు అయిందంటూ, ప్రజలను పక్కదారి పట్టిస్తున్నా రని మండిపడ్డారు. జగన్ రెడ్డి చెప్పే దొకటి చేసేదొకటి అని విమర్శించారు. ఇప్పటికైనా రైతు వ్యతిరేక విధానాలు విడనాడి, కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలన్నారు. పంట నష్ట పరిహారం చెల్లింపులతో పాటు, పంట ఉత్పత్తులకు తగిన మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఛలో ఎమ్మిగనూరు బీసీ గర్జనను విజయవంతం చేయండి: బీఎస్పీ



యెమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : బహుజన్ సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంలో జరుగు బీసీ గర్జన సభను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుడిపి సామేలు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రవికుమార్ మంత్రాలయం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు జె మోహన్ నియోజకవర్గ ఇన్చార్జ్ పల్లెపాడు లక్ష్మన్న నియోజకవర్గ కార్యదర్శి పల్లెపాడు యాకోబు కోసిగి మండల నాయకుడు పల్లెపాడు దావీదు పిలుపునిచ్చారు ఈ బీసీ గర్జన సభకు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్జే మల్లికల్ మరియు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు తెలియజేశారు. రాష్ట్రంలో 52 శాతం ఉన్న బీసీలకు బహుజన్ సమాజ్ పార్టీ రాబోయే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు కేటాయిస్తామని రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి గత నెలలో జరిగిన బహుజన రాజ్యాధికార యాత్రలో బహిరంగ ప్రకటన చేయడం జరిగింది .అందుకే మొట్టమొదటిగా కర్నూలు జిల్లాలో బీసీ గర్జనను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంచుతూ పెద్దకడబూరు మంత్రాలయం మండలాలలో ప్రచారం నిర్వహించారు. వచ్చే ఆదివారం ఎమ్మిగనూరు పట్టణానికి మంత్రాలయం నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలివచ్చి బీసీ గర్జనను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రత్నము అయ్యప్ప ఎంపీ యువరాజు కిరణ్ కుమార్ చిన్న తుంబలం ఈరన్న ఆనందు లక్ష్మన్న కల్లుకుంట ఆనంద్ అనిల్ కుమార్ ప్రభు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు .

## పలు శుభకార్యాలలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు

నందిగామ జూన్ 4 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణంలో ని నంది హిల్స్ అపార్ట్మెంట్ లో వైసిపి పార్టీ నాయ కురాలు వేచర్ల విజయలక్ష్మి నూతన గృహ ప్రవేశ వే డుకలో శాసన సభ్యులు మొండితోక జగన్ మోహన్ రావుపాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారుఅనంతరం బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఎ మ్మార్వో స్వర్గం నరసింహారావు కుమార్తె ఓణీల వేడు క కార్యక్రమంలో పాల్గొన్నారుఈ కార్యక్రమాల్లో స్థా నిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మోడీ పాలనలో ముస్లిం వర్గాలకు ప్రమాదం పొంచి ఉంది: కొలను కొండ శివాజీ

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో ఉన్న ముస్లిం వర్గాలకు, ముస్లిం సమాజం అభివృద్ధికి కాంగ్రెస్ గతంలో ఏ విధంగా తోడ్పడిందో దేశ ప్రజలందరూ గమనించడం జరిగిందని , నేడు మోడీ పాలనలో ముస్లిం వర్గాలకు ప్రమాదం పొంచి ఉందని ఏఐసిసి నాయకులు కొలనుకొండ శివాజీ ఆరోపించారు. దేశంలో ఉన్న ముస్లిం యువతి , యువకులు సైతం బిజెపి అరాచకాలకు చరమ గీతం పాడే సమయం ఆసన్నమైందని , అందులో భాగంగానే కర్ణాటక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని తెలిపారు. గాంధీ నగర్ లోని కొలను కొండ శివాజీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వైసిపి ప్రభుత్వం అనునిత్యం ముస్లింలపై దాడులు దౌర్జన్యం జరుగుతున్న బిజెపి అరాచక పాలనను ఖండించకపోవడం చాలా దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నాయకులు మోడీ ప్రభుత్వానికి సాష్టాంగ నమస్కారాలు చేసి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. దేశంలో నరేంద్ర మోడీ , ఆర్ఎస్ఎస్ , బజరంగ్దళ్ ,యోగి ఆదిత్యనాథ్ లాంటి వ్యక్తులు వల్ల ముస్లిం సమాజానికి పెద్ద ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ పరిపాలనలో దేశంలోనే ముస్లింల పైన అరాచకాలు దౌర్జన్యాలు జరుగుతున్న వైకాపా ప్రభుత్వం ఖండించకపోవడం చాలా దారుణమని మండిపడ్డారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత అప్పటి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఘనతని, సోనియా గాంధీ ఆదేశాల మేరకే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముస్లిం రిజర్వేషన్లు అమలు చేయడం జరిగిందని తెలిపారు. వైకాపా మంత్రులు, నాయకులు బిజెపితో అంటగాగుతూ ముస్లింల ఓటు బ్యాంకు కోసం నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఏపి లో మైనారిటీ ల స్థితిగతులు పెనం మీద నుంచి పొయ్యి లో పడిన చందముగా తయారైయ్యింది అని అన్నారు. వైకాపా సలహాదారులు ,మంత్రులు ,సజ్జాల రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిన్న విజయవాడ లో నిర్వహించిన ముస్లిం మేళ నిర్వహించిన తీరు ఆశ్చర్యాన్ని కలిగించిందని,కర్ణాటక ముస్లిం లు అక్కడ కాంగ్రెస్ కి వోట్ వేసి దేశానికి మార్గ దర్శకులు అయ్యారు .ఆ గాలి ఏపి లో కట్టడి చెయ్యటం కోసం నాన తంటాలు పడటం ముస్లిం యువత కాస్తా గమనిస్తా వుంది అని చెప్పారు.కమలాని కి ఏపి లో ఫ్యాన్ జిరాక్స్ కాఫీ అని ఏడ్దేవ చేశారు. దేశంలో ,రాష్ట్రంలో మోడీ ఆదిపత్యాన్ని బలపరిచేందుకు వైకాపా నాయకులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. కర్ణాటక గాలులు 2024 లో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని పూర్తి మెజార్టీతో గెలిపించడమే కాకుండా దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేసేందుకు ముస్లిం సోదరులు ఎంతో ఐక్యంగా ఉన్నారని, వై కా పా ప్రభుత్వ మాటలు ఏపి ముస్లింలు నమ్మవద్దని పేర్కొన్నారు.

## ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



వత్సవాయి జూన్ 4 ప్రజా పాలన ప్రతినిధి:తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమివత్సవాయి మండలంవేముల నర్వ గ్రామంలో మండలపార్టీ అధ్యక్షులు వడ్లమూడి.రాంబాబు మండల రైతు సం ఘం అధ్యక్షులు చిట్టూరి.సుభాష్ ఆధ్వర్యంలో ఏరు వాక పౌర్ణమి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలు గుదేశం పార్టీ జాతీయ కోశాధికారి మాజీ శాసనసభ్యులు రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాతయ్య రైతులందరికీ ఏరువాక పౌర్ణ మిశు భాకాంక్షలు తెలిపి మాట్లాడుతూఏరువాక పౌర్ణమి అంటే రైతులకు అతిపెద్ద పండుగ. తొలకరి ఆసన్న మయ్యే సమయంలోదున్నడానికి సిద్ధంగా ఉన్న పంట పొలాన్ని శుద్ధి చేసుకుని సేద్యం మొదలుపెట్టే ఉత్స వమేఏరువాక. భూమిని, పశువులను, సేద్యం పని ముట్లను పూజించే పండుగ ఇది.ఏరువాక రోజు రైతు లందరూ వ్యవసాయపనులు ప్రారంభిస్తారు.చంద్రన్న పాలనలో వ్యవసాయాన్ని పండుగ చేయడం జరిగిం దన్నారుచంద్రన్న పాలనలో 3 లక్షల రుణానికి రూ.6 వేలు చెల్లిస్తే, అదే రుణానికి జగన్ రెడ్డిపాలనలోరూ. 12 వేలు చెల్లించాల్సి వస్తున్నదన్నారుబ్యాంకుకు ముందుగా వడ్డీ చెల్లించే రైతుకే లక్ష వరకు సున్నా వడ్డీని అమలుచేస్తున్నారన్నారుచంద్రన్న పాలనలో వారంలోనే ధాన్యం బకాయిలు చెల్లింపులు చేయగా.. జగన్ రెడ్డిపాలనలో నెలలు గడుస్తున్నా బకాయిలు చెల్లించడం లేదు.ధాన్యం సేకరణ 47 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 35 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గిం చా రు.ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదే శం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, మాజీ అ ధ్యక్షులు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, వత్సవాయి మండలం తెలుగు రైతు సంఘం అధ్యక్షులు చిట్టూరి సుభాష్, రైతు నాయకులు ఉయ్యూరి అప్పారావు, అరిగల దావీదు, ఆదిమల్ల శ్రీను తదితరులు పాల్గొ న్నారు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబాలను డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పరామర్శ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 4 (ప్రజాపాలన ప్రతినిధి): నియోజకవర్గంలో పామిడిమర్రు గ్రామం మాజీ సర్పంచ్ చెక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి తల్లి మృతి చెందారు వారి కుటుంబాన్ని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. పూలమాల వేసి నివాళులర్పించారు. వెంకటేశ్వర రెడ్డి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు ఎంపీపీ సర్పంచ జడ్పిటిసి తదితరులు పాల్గొన్నారు.

## స్పోకెన్ ఇంగ్లీష్ బుక్స్ పంపిణీ చేసిన శ్రీరామ్ చినబా బు సుబ్బారావు




జగ్గయ్యపేట జూన్ 4 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం మార్కండేయ బజార్ నందు వేసవి సెలవల సందర్భంగా విద్యార్థులకు అక్షర ప్రగతి ఫౌండేషన్ వారి ఆ ధ్వర్యంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసెస్ మరియు క మ్యూనికేషన్ స్కిల్స్ ను ఆర్గనైజర్స్ ఏర్పాటు చేశారు ఆదివారం పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ బుక్స్ పంపిణీ కా ర్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ శ్రీ రామ్ సు బ్బారావు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరా%శీ% ధనుంజయ చినబాబు విచ్చేశారు.ఈ సంద ర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ వేసవి సెలవుల లో ప్రతి విద్యార్థి 45 రోజులుగా ఈ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో కోచింగ్ తీసుకొవడం ఈరోజు బుక్స్ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని ఇటువంటి ఒక మంచి ఆలోచన చేసిన ఆర్గనైజర్స్ రచ్చ శ్రీను, గోసిక శీను, గంజికొండలు, పి శ్రీనివాసరావు లను మనస్ఫూ ర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్ర్యమానికి సహాయ సహకారాలు అందిస్తున్న లిటిల్ ఏంజెల్ ప్రి న్సిపల్ శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలుపుతూ సేవ భా వంతో ఇంగ్లీష్ కోచింగ్ ఇచ్చిన అశోక్ కి సన్మాన కా ర్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పా ర్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, వార్డ్ కౌన్సిలర్ సం గేపు బుజ్జి, తెదేపా నాయకులు రచ్చ రామారావు ,బె తు రంగ,షేక్ మౌలాలి,పంతగి.రవి,బొట్ల భద్రం, వెనేగె ళ్ళ శ్రీను,ధర్మారావు,కోటా శ్రీను, రచ్చ వెంకటి తదితరు లు పాల్గొన్నారు.

## దేవినేని రమణ,తం గిరాల ప్రభాకరరావు ప్రజల హృ దయాల్లో చిరస్థాయిగా ఉంటారుమాజీ మంత్రి దేవి నేని ఉమ మాజీ ఎమ్మెల్యే తంగిరా ల సౌమ్య



నందిగామ జూన్ 4 ప్రజాపాలన ప్రతినిధి: దేవినేని వెంకటరమణ24వ వర్థంతిని పురస్కరించుకొని దేవి నేని వెంకట రమణ, ప్రణీత ఘాట వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌ మ్య దేశం శ్రేణులు పెద్ద ఎత్తున నివాళులు అర్పించా రు. నందిగామ గాంధీ సెంటర్ లో పుణ్య దంపతులకు నివాళులు అర్పించి, పెద్ద ఎత్తున అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూఉభయ రాష్ట్రాల్లో తెలుగువారి గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న వ్యక్తి దే వినేని రమణసూర్య చంద్రులు ఉన్నంత కాలం స్వర్గీ య దేవినేని వెంకట రమణ, తంగిరాల ప్రభాకరరావు ప్రజల హృదయాల్లో ఉంటారన్నారు ఎన్టీఆర్, చంద్ర బాబు నాయుడు వీరిని గుర్తించి కీలకమైన స్థానాల్లో శాసనసభ్యులుగా, మంత్రులుగా చేసారన్నారుక్రియా శీల కార్యకర్తగా, నాయకుడిగా, శాసనసభ్యునిగా వి ద్యాశాఖ మంత్రిగా బలమైన ముద్ర ఆ రంగంపై వేసా రన్నారుతాగునీరు, సాగునీరుకు ప్రాధాన్యం ఇచ్చారు. పేదవాడి ఇల్లు కట్టుకోవడానికి అవకాశం కల్పించారు

నేను తంగిరాల ప్రభాకరరావు , సౌమ్య ఆయన అడు గుజాడల్లో నడిచాము. ఎన్టీఆర్, చంద్రబాబు స్ఫూర్తి తో అందరం ముందుకు వెళతామన్నారు ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రజలు విరివిగా పాల్గొన్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

సోమవారం 05, జూన్ 2023

## అహింసా ప్రవక్త ఆకుపచ్చని ఆలోచనలు

మన మహాత్ముడు అహింసా ధర్మ ప్రవక్త మాత్రమే కాదు, హరిత ద్రష్ట కూడా. ఇంచుమించు మూడు దశాబ్దాల క్రితం గాంధీజీ రచనల సంకలనం 'ఇండస్ట్రియలైజ్ – అండ్ పెరిష్' చదువుతుండగా అందులోని కొన్ని వ్యాఖ్యలు నన్ను అమితంగా ఆకట్టుకున్నాయి. 'పాశ్చాత్య ప్రపంచం వలే పారిశ్రామికీకరణకు భారత్ పూనుకోవడాన్ని భగవంతుడు అడ్డుకోవాలి. ఒక చిన్న ద్వీప రాజ్య (ఇంగ్లాండ్) ఆర్థిక సామ్రాజ్యవాదం శృంఖలాలలో ప్రపంచం నేడు నలిగిపోతోంది. ముప్పై కోట్ల మందికి పైగా జనాభా ఉన్న ఒక దేశం ఇంగ్లాండ్ తరహా ఆర్థిక దోపిడీకి పూనుకుంటే అది ప్రపంచంపై మిడతల దండు దాడే అవుతుంది' (ఈ వ్యాఖ్యలు తొలుత 20, డిసెంబర్, 1928 'యంగ్ ఇండియా' సంచికలో ప్రచురితమయ్యాయి). పర్యావరణ ఉద్యమాల వెలుగులో ఈ వ్యాఖ్యలను పరిశీలిస్తే అవి మరింతగా అర్థమవుతాయి. సహజవనరుల సాంద్ర, ఇంధన సాంద్ర పారిశ్రామికాభివృద్ధి విపరీత పోకడలకు వ్యతిరేకంగా గాంధీ చేసిన హెచ్చరికే ఆ వ్యాఖ్యల సారాంశం.మనుషుల దురాశా తత్వ విమర్శకుడుగా, వికేంద్రీకృత, గ్రామ–కేంద్రిత (తత్కారణంగా తక్కువ విధ్వంసకరమైన) ఆర్థిక వ్యవస్థ ప్రతిపాదకుడుగా, హానికరమైన, వినాశకరమైన ప్రభుత్వ విధానాలపై అహింసాయుత పద్ధతులలో పోరాట పథనిర్ణేతగా గాంధీ తమకు స్ఫూర్తిప్రదాత అని పర్యావరణ ఉద్యమాలు నొక్కి చెప్పుతున్నాయి. మన దేశ ప్రజలలో పర్యావరణ చైతన్యాన్ని రగిలించి, పెంపొందించిన చిప్కో, నర్మదా బచావో ఉద్యమాలను నిర్వహించిన వ్యక్తులు గాంధేయవాదులే. ఆలోచనలోనూ, కార్యాచరణలోనూ తాము గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తున్నామని వారు స్వయంగా చెప్పుకున్నారు. పాశ్చాత్య పర్యావరణ వేత్తలు మహాత్ముడిని తమ మార్గదర్శిగా అంగీకరించారు. 'స్మాల్ ఈజ్ బ్యూటిఫుల్' అని ఘోషించిన ఆర్థికవేత్త ఇ.ఎఫ్ షూమాకర్ (1911%--%77) జర్మన్ గ్రీన్ పార్టీ సైద్ధాంతికవేత్తలు గాంధీ హరిత వివేచన ప్రభావితులే. కాలానికి ముందే ప్రభవించిన పర్యావరణవేత్తగా గాంధీజీ విశిష్టతను ధ్రువీకరించి, దృఢపరచడమే నా యీ వ్యాస లక్ష్యం. ఇందులో భాగంగా, మన ప్రస్తుత ఆందోళనలను ఎంతో ముందుగానే ఊహించిన ఆయన ఆలోచనలలోని కొన్ని ఇతర అంశాలను ప్రస్తావించదలుచుకున్నాను. మరీ ముఖ్యంగా వృక్షజాలం ప్రాముఖ్యత, ధరిత్రికి ఆకుపచ్చ ఆచ్ఛాదనం ఆవశ్యకత గురించి ఆయన చేసిన (ఎవరికీ పెద్దగా తెలియని) కొన్ని వ్యాఖ్యలను విపులంగా ప్రస్తావిస్తాను. 1925 డిసెంబర్‌లో గుజరాత్‌లోని కచ్ ప్రాంతానికి గాంధీ వెళ్లారు. అదొక ఎడారి సీమ. ఆయన ఆతిథేయి జయకృష్ణ ఇంద్రాజీ ('గుజరాత్ రత్నం'గా ఇంద్రాజీని గాంధీ అభివర్ణించారు). 1849లో జన్మించిన జయకృష్ణ స్వీయ శిక్షణతో రూపొందిన వృక్ష శాస్త్రవేత్త. పోర్‌బందర్ సంస్థాన ఉద్యోగి (ఇదే సంస్థానాధిపతులకు గాంధీ పూర్వీకులు కూడా తమ సేవలందించారు). ధరిత్రికి అద్భుత శోభను సమకూర్చే వృక్ష సంపదపై భారతీయులలో ఆసక్తి కొరవడడం గాంధీజీ మిత్రునికి ఆశ్చర్యం గొలిపింది. ఆయన ఇలా వ్యాఖ్యానించారు: 'ఈ దేశంలోని అపార, వైవిధ్య పూరితమైన వృక్ష జగత్తు గురించి యూరోపియన్లు విపులంగా రాశారు. మరి నా దేశస్తులకేమో తమ గృహావరణంలోని మొక్కల గురించి గానీ తమ కాళ్లకింద నలిగిపోతున్న గడ్డి మొక్కల గురించి తెలిసింది దాదాపుగా పూజ్యం'. జయకృష్ణ ఆతిథ్యంలో గడిపిన అనంతరం గాంధీ ఇలా రాశారు: 'బర్డా కొండ ప్రాంతాల్లోని ప్రతీ చెట్టు గురించీ, ప్రతీ ఆకు గురించి జయకృష్ణకు బాగా తెలుసు. మొక్కల పెంపకంలో ఆయనకు సంపూర్ణ విశ్వాసం ఉన్నది. ఆ కార్యక్రమానికి ఆయన అధిక ప్రాధాన్యమిస్తున్నారు. మొక్కలను నాటి పెంచడం ద్వారా అనేక సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆయన విశ్వసిస్తున్నారు ఈ విషయంలో ఆయన ఉత్సాహం, నమ్మకం అపూర్వమైనవి. ఆయన సహచర్యంలో అవి నాకూ సంక్రమించాయి'.జయకృష్ణ ఒక అందమైన ప్రదేశంలో గాంధీ చేత ఒక మొక్కను నాటించారు. 'ఇదే కచ్‌లో నేను నిర్వహించిన ఆనందదాయకమైన, ప్రయోజనకరమైన పని' అని మహాత్ముడు రాశారు. జయకృష్ణ చేస్తున్న కృషి గాంధీకి దక్షిణాఫ్రికా పట్టణం ఒక దానిలో తాను స్వయంగా చూసిన మార్పులను జ్ఞప్తికి తెచ్చింది. మహాత్ముడు ఇలా రాశారు: 'జోహాన్నెస్‌బర్గ్ కూడా ఇటువంటి ప్రాంతమే. అక్కడ ఒకప్పుడు గడ్డి మినహా ఏమీ పెరిగేది కాదు. అక్కడ ఒక భవనం కూడా ఉండేది కాదు. నలభై ఏళ్ల వ్యవధిలో అదొక స్వర్ణనగరంగా అభివృద్ధి చెందింది. అంతకు ముందు ఒక బకెట్ నీటి కోసం పన్నెండు అణాలు చెల్లించేవారు. కొన్ని సందర్భాలలో సోడా %--%నీటినీ కొనుక్కునేవారు. సోడా నీటితోనే తమ ముఖాలు, చేతులు కడుక్కునే సందర్భాలు కూడా ఉండేవి. ఇప్పుడు అక్కడ నీరు ఉన్నది, చెట్లు ఉన్నాయి. బంగారు గనుల యజమానులు మొదటి నుంచీ ఆ ప్రాంతాన్ని హరిత ప్రదేశంగా అభివృద్ధిపరిచేందుకు ప్రాధాన్యమిచ్చారు. దూర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి నాటి, పెంచిన మొక్కలతో అక్కడ వర్షపాతం కూడా పెరిగింది. అడవులను నరికివేసిన చోట వర్షపాతం తగ్గడమూ, అడవులను అభివృద్ధిపరిచిన చోట వర్షపాతం పెరగడమూ సహజ ఉదంతాలు కదా'.కొన్ని సంవత్సరాల అనంతరం సబర్మతీ ఆశ్రమంలో ఒక రోజు రాత్రి గాంధీ కోరికపై తుమ్మ చెట్టు కొమ్మలను తీసుకువచ్చారు. 'వాటి చిన్ని ఆకులు అన్నీ నిద్రపోతున్నాయి' అని మహాత్ముని శిష్యురాలు మీరా బెన్ వ్యాఖ్యానించారు. దానిపై గాంధీ ఇలా ప్రతిస్పందించారు: 'చెట్లు కూడా మనలాంటి ప్రాణులే. మన మాదిరిగానే అవీ ఊపిరి పీలుస్తాయి, ఆహారం తింటాయి, నీళ్లు తాగుతాయి. మన మాదిరిగానే వాటికి కూడా నిద్ర పోవలసిన అవసరం ఉన్నది. రాత్రిపూట విశ్రాంతి తీసుకుంటున్న చెట్టు కొమ్మలు నరికి వేసి వాటి ఆకులు తెంచుకోవడం చాలా క్రూరమైన పని'. అలా రాత్రిపూట విశ్రమిస్తున్న చెట్టు కొమ్మలను తీసుకురావడం గాంధీకి చాలా బాధ కలిగించిందని మీరా బెన్ రాశారు. ఇంకా ఈ విషయమై ఇంగ్లీష్, గుజరాతీ భాషలలో ఏక కాలంలో ప్రచురితమైన ఒక వ్యాసంలో గాంధీ ఇలా రాశారు: 'కసాయివాడు కూడా కొంత మేరకు మానవీయ దృష్టితో వ్యవహరిస్తాడు. గొర్రె మాంసం తినడానికి ఇష్టపడే వ్యక్తి రాత్రిపూట నిద్రపోతున్న గొర్రెల మందను సంహరించడు. జంతువులు గానీ, మొక్కలు గానీ సృష్టిలోని ప్రాణులు అన్నిటి పట్ల మనం సమదృష్టితో వ్యవహరించాలి. కేవలం తన ఆనందానికే ప్రాధాన్యమిచ్చి, ఇతర ప్రాణుల శ్రేయస్సును పట్టించుకోనివాడు మనిషి కాడు. ఆలోచనారహితుడు'.సహజ వనరుల వినియోగంలో సంయమనం అవసరమని స్పష్టం చేసిన తరువాత భారతీయ సంస్కృతిలో చెట్టూ చేమకు గల సమున్నత స్థానాన్ని గాంధీ ప్రశంసించారు. ఆయన ఇలా రాశారు: 'వృక్షాలు, ఇతర చైతన్యశీల జీవులను పరిపూర్ణంగా గౌరవించే తత్వాన్ని భారతీయులు అలవరచుకున్నారు. అడవిలోని ప్రతీ చెట్టు వద్దకు వెళ్లి దమయంతి తన బాధను చెప్పుకున్న తీరును కవి వర్ణించాడు. శకుంతలకు పూల మొక్కలు, ఫల వృక్షాలే కాదు పక్షులు, జంతువులు కూడా ఆత్మీయ నేస్తాలే. అత్తవారింటికి వెళ్లే సందర్భంలో వాటినుంచి దూరమవుతున్నందుకు ఆమె ఎంతగా పరితపించిందో కాళిదాస మహాకవి హృద్యంగా అభివర్ణించాడు'. ఈ సందర్భంగా, చెట్ల ప్రాధాన్యాన్ని వివరిస్తూ నవీన పర్యావరణవేత్త ఒకరు అన్న మాటలను పేర్కొనడం సముచితంగా ఉంటుంది.

# ఈ విజేతలకు న్యాయం జరిగేనా?







అభినందించిన ప్రజలే అలక్ష్యం చేస్తారు! సామాజిక మాధ్యమాలు ప్రజాభిప్రాయాన్ని అమితంగా ప్రభావితం చేస్తున్న ఈ రోజుల్లో ఇదొక చేదు సత్యం. న్యాయం కోసం పోరాడుతున్న రెజ్లర్ల (మల్ల యోధులు)కు సరిగ్గా ఈ కఠోర వాస్తవమే తెలిసివచ్చింది. ఒలింపిక్ పతకాల విజేతలు అయిన ఆ రెజ్లర్లను ఘనంగా సన్మానించిన వారు, ఆ ప్రతిభావంతుల విజయ గాథను వెండితెర కెక్కించిన వారు, ఆ క్రీడా యోధులతో కలిసి సెల్ఫీలు తీసుకోవడానికి ఆరాటపడిన వారు ఇప్పుడు తమకు తామే ఆ రెజ్లర్లకు దూరమయ్యారు. వారి అసాధారణ పోరాటాన్ని ఉద్దేశపూర్వకంగా ఉపేక్షిస్తున్నారు. భారత్‌కు గర్వ కారకులుగా సమున్నత ప్రశంసలు పొందిన ఆ ఒలింపిక్ విజేతలు ఒక రాజకీయ కుట్రలో భాగస్వాములు అనే నిందకు ఇప్పుడు గురవుతున్నారు తాము సాధించిన విలువైన పతకాలను గంగార్పణం చేస్తామని హెచ్చరించినప్పుడు నాటక ఫక్కీలో వ్యవహరిస్తున్నారనే పరిహాసం వారికి ఎదురయిందిబీ దేశ పాలకుల మద్దతుదారుల నుంచి 'జాతి–వ్యతిరేకులు' అనే ఈసడింపులను చవిచూస్తున్నారు. సరే, రెజ్లర్లు తమ నిరసనద్వారా లైంగిక వేధింపులు అనే సమస్యాత్మక అంశంపై ప్రజలను మరింతగా జాగృతం చేశారన్న వాస్తవాన్ని అధికారంలో ఉన్నవారు గుర్తించడం లేదు. గుర్తించక పోగా మీరు చేస్తున్న ఆరోపణలకు తొలుత 'రుజువులు' చూపండి అని బాధితులను ఆదేశిస్తున్నారు. ఇంతకూ అసలు దుష్కార్యానికి పాల్పడిన వ్యక్తి స్వేచ్ఛగా ఉన్నాడు!వీధి పోరాటాలు ఒకసారి ప్రారంభమయితే అవి మొరటు రాజకీయాలలో చిక్కుకోకుండా ఉంటాయా? ఆ అనివార్య పరిణామమే ఇప్పుడు రెజ్లర్ల పోరులో కూడా సంభవిస్తోంది. కొత్త పార్లమెంటు భవనం ప్రారంభోత్సవం సందర్భంగా నిరసన తెలుపుతున్న రెజ్లర్లను 'భారత ప్రజాస్వామ్య కొత్త గృహం' వద్దకు పోలీసులు ఎట్టి పరిస్థితులలోనూ అనుమతించరన్నది ముందుగా ఊహించిన విషయమే. చివరకు అలానే జరిగింది మరి. విచిత్రమేమిటంటే రెజ్లర్లను నిర్దాక్షిణ్యంగా నిరసన ప్రదేశం నుంచి దూరంగా తరలించిన పోలీసులు, సుప్రీంకోర్టు ఆదేశించేంత వరకు మల్ల యోధురాళ్ల ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయనే లేదు. ఒలింపిక్ స్వర్ణపతక విజేత అభినవ్ బింద్ర అన్నట్టు ప్రతీ క్రీడాకారుడు రక్షణకు, సాధికారిత కల్పించే వాతావరణానికి పూర్తిగా అర్హుడు. మరి మన యువ క్రీడాకారులు అటువంటి ప్రోత్సాహకర పరిస్థితులను పూర్తిగా పొందుతున్నారా?గత జనవరిలో రెజ్లర్ల నిరసన తొలుత ప్రారంభమయినప్పుడు నేను జంతర్ మంతర్ వద్దకు వెళ్లాను. పేరు పొందిన క్రికెటర్లు మినహా, ఇతర క్రీడాకారులు ఎవరూ తమ సమస్యలపై నిర్భయంగా మాట్లాడగలిగే పరిస్థితులు మన సమాజంలో లేవు. ఎవరూ అందుకు సాహసించరు. ఈ నేపథ్యంలో ఒలింపిక్ పతకాలు సాధించిన రెజ్లర్లు తమకు జరిగిన, జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ముందుకు రావడమనేది చాలా సాహసోపేతమైన విషయం. 'లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా గళమెత్తడానికి మీకు ఇంత సుదీర్ఘ కాలం ఎందుకు పట్టింది?' అని నేను ప్రశ్నించగా వినేశ్ ఫోగాట్ ఎలాంటి భావోద్వేగానికి లోనుకాకుండా ఇలా సమాధానమిచ్చారు: 'మేము చేస్తున్న ఆందోళన మాకు ఎంత కఠినమైనదో మీకు తెలుసా? లైంగిక వేధింపుల గురించి మాట్లాడి ఉన్నట్టయితే మా తల్లిదండ్రులు మా శిక్షణ కార్యక్రమాలను నిలిపివేసి, వెన్వెంటనే వివాహం చేసి ఉండేవారు. ఆ వేధింపులకు వ్యతిరేకంగా అప్పుడే బయటపడి ఉన్నట్టయితే మా క్రీడా జీవితాలు ఒక్కసారిగా ముగింపుకు వస్తాయనే భయంతోనే మేము ఇంతకాలం మౌనంగా ఉండిపోయామన్నదే చెప్పవలసిన నిజం'. ఈ వాస్తవాల దృష్ట్యా మన రెజ్లర్లను తెగడం కాకుండా ప్రశంసించవలసిన అవసరమున్నది. ఫోగాట్ సోదరీమణులు, సాక్షి మాలిక్‌లు ఇతర క్రీడాకారుల వంటి వారు కాదు. కొత్త పుంతలు తొక్కిన క్రీడా రంగ విప్లవకారులుగా వారిని పరిగణించి తీరాలి. ఆ అద్భుత అథ్లెట్ల ప్రభావం వారి వ్యాయామశాలకే పరిమితం కాదు, విశాల సమాజమంతటా వ్యాపించింది. నా యీ ప్రశంస సహేతుకమైనది. ఎందుకంటే మల్ల యుద్ధ క్రీడల్లో ప్రపంచ స్థాయిలో జయతాక నెగురవేసిన తొలి మహిళలు వారు. మల్ల యుద్ధం అనేది కేవలం పురుషుల ఆట అనే భావనను వారు పూర్తిగా రూపుమాపారు. ఆ క్రీడ గురించి శతాబ్దాలుగా మన సమాజంలో నెలకొని వున్న దురభిప్రాయాలను వారు బద్దలుకొట్టారు. జెండర్ సంబంధాలపై సంప్రదాయక ఆలోచనా రీతులను త్రోసిపుచ్చడంలో సఫలమయ్యారు. ఎన్నో అవరోధాలను అధిగమించి విజేతలు అయ్యారు. హర్యానా గ్రామీణ ప్రాంతాల మహిళల్లో ఒక అపూర్వ చైతన్యానికి వారు విశేషంగా దోహదం చేశారు 'బేటీ బచావో, బేటీ పడావో' నినాదం కంటే ఎంతో ఎక్కువ ఫలితాలను ఆ మహిళా రెజ్లర్లు సాధించారు.నిజమే, న్యాయం కోసం పోరాడుతున్న రెజ్లర్లు జాతికి గర్వకారకులే. జెండర్ సాధికారతకు ప్రతీకలే. అయితే క్రీడారంగాన్ని నిర్వహిస్తున్నవారు, ఆట ఆడి విజయాలు సాధించి దేశ ప్రతిష్ఠను ఇనుమడింపచేస్తున్న క్రీడాకారుల మధ్య అధికార అసమతౌల్యతను వారు మార్చలేక పోయారు. ఎవరినైతే అరెస్ట్ చేయాలని రెజ్లర్లు డిమాండ్ చేస్తున్నారో ఆ వ్యక్తి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ఇంచుమించు మూడు దశాబ్దాలుగా లోక్ సభకు ఎన్నికవుతూ వస్తున్న రాజకీయ నాయకుడు. అతడొక రాజకీయ 'బాహుబలి' (మహాశక్తిమంతుడు). రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆయన వ్యక్తిగత సంస్థానం. ఆ సంస్థ కార్యకలాపాలలో ఆయనదే తుది మాట. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే బ్రిజ్ భూషణ్ భారతీయ జనతా పార్టీ ఎంపి. ఉత్తర ప్రదేశ్ నడిబొడ్డు జిల్లాల్లో బాగా పలుకుబడి ఉన్న నాయకుడు. ముంబై డాన్ దావూద్ ఇబ్రహీమ్ అనుచరులకు ఆశ్రమయమిచ్చాడన్న నెపంతో బ్రిజ్ భూషణ్‌ను గతంలో టాడా కింద అరెస్ట్ చేశారు. తన రాజకీయ ప్రత్యర్థి అయిన ఒక వ్యక్తిని తాను స్వయంగా హతమార్చినట్టు బ్రిజ్ భూషణ్ బహిరంగంగా అంగీకరించాడు. నేర చరిత్ర ఇంతగా ఉన్నప్పటికీ యూపీలో అతని మాటకు ఎదురులేదు. ఏ ఎన్నికల్లోనూ ఎట్టి పరిస్థితులలోనూ పరాజయం పాలు కాలేదు. సరిగ్గా ఈ గెలిచే సామర్థ్యమే అతనికి శ్రీరామ రక్షగా ఉన్నది.భారతీయ క్రీడారంగ చరిత్రలో రెజ్లర్ల నిరసన ఒక అవిస్మరణీయ ప్రా?ముఖ్యం గల సంఘటన. చాలా కాలంగా శక్తిమంతులైన అధికారులకు వ్యతిరేకంగా మాట్లాడేందుకు అథ్లెట్లు భయపడుతూ వస్తున్నారు. మహిళా అథ్లెట్లు అయితే పూర్తిగా నోరు కట్టేసుకోవల్సిన పరిస్థితి. క్రీడా సంఘాల అధికారులు ఫైవ్‌స్టార్ సదుపాయాలను పొందుతుండగా క్రీడాకారులకు అవి అనూహ్యంగా ఉండేవి. యజమాని వద్ద సేవకులు ఉన్నట్టుగా అధికారుల వద్ద వారు అలా నడచుకోవలసిన పరిస్థితి. అంతర్జాతీయ పోటీలకు వెళ్లినప్పుడు కూడా తరచు తాత్కాలిక ఏర్పాట్లతో సర్దుకుపోవాల్సి వచ్చేది. 1978లో బ్యాంకాక్‌లో ఆసియన్ గేమ్స్ సందర్భంగా స్థానిక గురుద్వారాలో వండిన ఆహారంతో మన క్రీడాకారులు సరిపెట్టుకున్నారు!ఈ పరిస్థితులలో ఇప్పుడు మార్పు వచ్చింది. 2010 కామన్వెల్త్ క్రీడా పోటీల నాటి నుంచి యువ భారతీయులు క్రీడా ప్రతిభ శిఖరాలను అధిరోహించడం ప్రశస్తంగా వేగవంతమవడం వల్లే ఆ మార్పు సాధ్యమయింది. కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ వారి ఇటీవలి నూతన కార్యక్రమం 'టార్గెట్ ఒలింపిక్ పోడియమ్ స్కీమ్' (టాప్స్) ఆ పరిణామానికి శిఖరాయమానమనడంలో సందేహం లేదు. ప్రతిభావంతులైన యువ క్రీడాకారులకు కొత్త అవకాశాలను అది కల్పిస్తోంది. ముఖ్యంగా మహిళా క్రీడాకారులు ఇప్పుడు అన్ని ఆటలలోనూ విశేషంగా రాణిస్తున్నారు. కేవలం కుస్తీ పోటీలలోనే కాకుండా, బ్యాడ్మింటన్, వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్ మొదలైన క్రీడా పోటీలలో ప్రపంచ చాంపియన్లుగా వెలుగొందుతున్నారు. తద్వారా ఆటల పట్ల ప్రజల దృక్పథంలో మౌలిక మార్పును తెచ్చారు. జెండర్ సమానత్వం పట్ల అవగాహన, ఆమోదనీయతను పెంపొందించారు. మహిళా క్రికెటర్ల ఘనవిజయాలు ఈ కొత్త వైఖరులను మరింతగా దృఢపరుస్తున్నాయి. ఆట స్థలంలో ఘన విజయాలు సాధించిన వారు విశాల సమాజంలోనూ తమకు విశేష గౌరవాదరాలను కోరుకుంటారు. ఒక విధంగా, రెజ్లర్ల పోరాటం అటువంటి మాన్యత కోసమేనని చెప్పవచ్చు. మహిళా మల్ల యోధురాళ్ల నుంచి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను కనీసం ప్రశ్నించేందుకు సైతం ఎందుకు సంకోచిస్తున్నారు? 'లైంగిక నేరాల నుంచి బాలలకు సంరక్షణ' (పోస్కో) చట్టం నిబంధనలను ఆ మహాశయుడి విషయంలో ఎందుకు వర్తింప చేయడం లేదు? రెజ్లర్లతో చర్చలు జరిపేందుకు కూడా క్రీడా మంత్రి ఎందుకు విముఖత చూపుతున్నారు? ప్రతీ అంశం మీద ధారాళంగా మాట్లాడుతూ ప్రభుత్వాన్ని వెనకేసుకు వచ్చే మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి స్మృతి ఇరానీ మహిళా రెజ్లర్ల విషయంలో మౌనం వహించడమేమిటి? ప్రధానమంత్రి ఒక్క మాట కూడా ఎందుకు చెప్పలేదు? ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలుపడమనేది పౌరుల ప్రాథమిక హక్కు కాదూ? నిరసన తెలుపడానికి రెజ్లర్లు అనుసరిస్తున్న పద్ధతుల విషయమై మీరు విభేదించవచ్చు. అయితే ఆ మల్ల యోధురాళ్లు ఏ కారణంగా ఆ అసాధారణ నిరసనకు దిగారో, ఆ బాధాకర అంశంపై వారికి సమాజంలోని సమస్త వర్గాలూ మరింతగా సహానుభూతి, సంఘీభావం తెలుపవలసిన అవసరం ఎంతైనా ఉందనడంలో సందేహం లేదు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారంటూ ఒలింపియన్లపై అధికార యంత్రాంగం దాష్టీకానికి గురవుతుండగా నిందితుడు అయిన ఎంపి, కొత్త పార్లమెంటు ప్రారంభ మహోత్సవంలో ఒక వీఐపి అతిథిగా ఉన్నాడు! మరి ఇటువంటి పరిస్థితుల్లో కష్ట నష్టాలను లెక్క చేయకుండా ధైర్యంగా పోరాడుతున్న రెజ్లర్లకు ఎప్పటికైనా న్యాయం జరుగుతుందా?

# గోసరిల్లిన నేలలో బంగారు సిరి

'పరాయి పాలనలో ఆచరణకు నోచుకోని ఎన్నో అద్భుతాలను కేవలం తొమ్మిదేండ్లలో చేసి చూపించారు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తొలిరోజు నుంచే సమ్మిళిత ప్రగతిబాటలో యావత్ తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా సమూలమైన మార్పునకు శ్రీకారం చుట్టారు. స్పష్టమైన లక్ష్యం, విస్పష్టమైన వ్యూహం, సాహసోపేతమైన నిర్ణయాలు, విధానాలకు అనుగుణంగా మెరుపు వేగంతో, ఆచరణలో ప్రగతి రథచక్రాలకు పరుగులు పెట్టించారు' అంటూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ రాసిన ప్రత్యేక వ్యాసం.పరాయి పాలనలో రైతులు నష్టపోవడానికి ప్రధాన కారణం కల్తీ. గతంలో విత్తనాలు, ఎరువులు నకిలీవి సరఫరా చేసి వ్యాపారులు లబ్ధి పొందేవారు. ఆరుగాలం కష్టపడ్డ రైతు మాత్రం మోసపోయి తనువు చాలించాడు. కానీ ఇవాళ తెలంగాణలో నకిలీ వ్యాపారమే లేకుండా చేయగలిగారు కేసీఆర్. ఎరువులు, విత్తనాలను సబ్సిడీపై ప్రభుత్వమే సరఫరా చేస్తున్నది. దీంతో వ్యవసాయం లాభసాటిగా మారింది.'ఎద్దేడ్చిన ఎవుసం, రైతేడ్చిన రాజ్యం'ఎక్కు వ కాలం నిలబడవు. నిజానికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పూర్వం ఈ ప్రాంత పరిస్థితి ఇలాగే ఉండేది. సరైన మౌలిక సదుపాయాల్లేక, వనరులున్నా సరైన నిర్వహణ లేక గోసరిల్లిన తెలంగాణ రైతాంగానికి భరోసానిచ్చారు సీఎం కేసీఆర్. ఉమ్మడి రాష్ట్రంలో ఓ పక్క ఆంధ్ర ప్రాంతం దక్షిణ భారత ధాన్యాగారంగా ప్రసిద్ధి చెందితే జీవనదులు ప్రవహించిన తెలంగాణలో మాత్రం నీళ్లు లేక భూములు బీళ్లు వారేవి. ఈ గోస నుంచే 'నీళ్ళు–నిధులు–నియామకాల' నినాదంతో తెలంగాణ ఆత్మగౌరవ పోరాటం మొదలైంది. నిజానికి తెలంగాణ వెనుకబడిన ప్రాం తం కాదు, వెనుక పడేయబడిన ప్రాంతం. అద్భుత వనరులున్న తెలంగాణలో కొంత చేయూతనిస్తే రైతాంగం అద్భుతాలు సృష్టించగలుగుతుందని కేసీఆర్ పదే పదే అనేవారు. దాన్ని నిరూపిస్తూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో తనదైన నాయకత్వం, దూరదృష్టితో దశాబ్దంలోనే ప్రతి రైతు సగర్వంగా తలెత్తుకునేలా చేయగలిగారు. రైతాంగ సుస్థిరాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి వ్యవసాయ రంగంలో తెస్తున్న మార్పులు, మౌలిక సదుపాయాల కల్పనలో కేసీఆర్ నూతన వ్యవసాయ విప్లవానికి నాంది పలికారు. ఒకప్పుడు నామమాత్రపు కేటాయింపులతో నిర్లక్ష్యం చేయబడిన వ్యవసాయ రంగానికి గత పదేండ్లలో ఏకంగా రూ.1,92,000 కోట్లు కేటాయించారు. తద్వారా సుప్తచేతనావస్థలో ఉన్న తెలంగాణ వ్యవసాయరంగానికి జీవం పోసి రైతు జీవితాల్లో వెలుగును నింపారు.నేడు ప్రపంచమంతా ఆర్థికశక్తి బలోపేతం కోసం పారిశ్రామికీకరణ పేరుతో ప్రాథమిక రంగమైన వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడం గమనిస్తూనే ఉన్నాం. కానీ మన రాష్ట్రంలో ఒకవైపు పారిశ్రామిక రంగం పరుగులు పెడుతుంటే, అంతకు రెట్టించిన ఉత్సాహంతో వ్యవసాయరంగం పురోగమిస్తున్నది. ధార్మిక చింతనతో ప్రజలను మభ్యపెట్టకుండా, తాత్విక పునాదుల మీద తెలంగాణ భవిష్యత్‌ను ప్రణాళికా బద్ధంగా నిర్మిస్తూ, భావితరాలకు ఆహార కొరత లేకుండా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చారు.

## ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడిగా ముంద్ర శ్రీను



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్ : మండలం లో వైఎస్ఆర్సిపి దాచేపల్లి టౌన్ అధ్యక్షుడిగా ముంద్ర శ్రీనుకు చోటు దక్కింది , ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ , ఇంతటి అవకాశం కల్పించిన గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఎస్సీలకు ఎప్పుడు అండగా ఉంటారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అంటే బడుగు బలహీన వర్గాల పార్టీ అని , సామాన్య కార్యకర్తగా పనిచేస్తూ , పార్టీకి చేసిన సేవల ను గుర్తుపెట్టుకుని ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడిగా పదవిని ఇవ్వడం జరిగిందని , నన్ను నమ్మి ఇచ్చిన నాయకులకు ఎమ్మెల్యేకు రుణపడి ఉంటానని , పార్టీ కోసం ఎల్లప్పుడూ కష్టపడి పనిచేస్తానని తెలిపారు.

## విద్యా దీవెన కార్యక్రమానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి పర్యటన స్థలాన్ని పరిశీలించిన, పల్నాడు జిల్లా కలెక్టర్, పల్నాడు జిల్లా ఎస్పీ



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 4 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా క్రోసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 12వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన. విద్యా దీవెన కానుక కార్యక్రమ ప్రారంభోత్సవానికి రానున్న సందర్భంగా ఏర్పాట్లు చేస్తున్న పోలీస్ మరియు రెవెన్యూ అధికారులు.సభ ప్రాంగణము మరియు వేదికలకు సంబంధించి క్రోసూరు మండలంలోని క్రోసూరు ఏపీ మోడల్ స్కూల్, జడ్పీ హైస్కూల్ మరియు బయ్యావరం గ్రామంలోని జడ్పీ హైస్కూల్ ను పరిశీలించిన పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ ,కలెక్టర్ శివశంకర్ ఐఏఎస్ ,గౌరవ ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమ కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ తలశిల రఘురాం , జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఐఏఎస్ మరియు సత్తెనపల్లి ఆది నారాయణ , పెదకూరపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరాస్వామి . వారితోపాటు ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో విజేతగా నిలిచిన కాకతీయ హెల్త్ క్లబ్ స్విమ్మింగ్ అకాడమీ విద్యార్థులు



నందిగామ జూన్ 4 ప్రజా పాలన ప్రతినిధి:ఈ నెల 2, 3.వ తేదీలలో స్విమ్మింగ్ పోటీలను హైదరాబాదులో యూత్ స్విమ్మింగ్ ఛాంపియన్ వారునిర్వహించిన ఈ పోటీలలో 300కు పైగా విద్యార్థులు పాల్గొన్నారు ఈ పోటీలలో కాకతీయ అపోలో స్కూల్ కి చెందిన. .వరుణ్ సాయి అండర్ 15 విభాగంలో ప్రథమ స్థాన ము, ఇదే విద్యార్థికి బ్యాక్ స్ట్రోక్ విభాగంలో తృతీయ స్థానాన్ని సాధించాడు..కీర్తన్ అనే విద్యార్థి 25మీటర్స్ విభాగంలో ద్వితీయ స్థానాన్ని, కిక్ బోర్డు విభాగంలో తృతీయ స్థానాన్ని సాధించాడు. నవదీప్ అనే వి ద్యా ర్థి 25మీటర్స్ విభాగంలో ద్వితీయ స్థానాన్ని సాధిం చాడుఇదే విభాగంలోసాయి ఫణి సాత్విక్ తృతీయ స్థానాన్ని సాధించినట్లు ఆ పాఠశాల అధినేత కాపా ర వీంద్రనాద్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ పోటీలకు నందిగామ కాకతీయ హెల్త్ క్లబ్ అకాడమీ విద్యా ర్థు లు 8 మంది పా ల్గొని ఉత్తమ ప్రతిభను కనబరి చా రు. ఈ విద్యా ర్థు లను డైరెక్టర్ కాపా కార్తికేయ, స్వి మ్మింగ్ కోచ్ ఆకుల గోపీచంద్ అభినందించారు.

## ఓ ఎస్ జి ఫౌండేషన్ కి మరో స్వచ్ఛంద సంస్థ 20 రూపీస్ ఫౌండేషన్ వారిచే సత్కారం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూన్ 4: 20 రుపీస్ ఫౌండేషన్ నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది వేసవికాలంలో రక్త కొరత తక్కువగా ఉంటుందని గమనించిన సమస్త వ్యవస్థాపకుడు భాను నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఈ యొక్క రక్తదాన శిబిరం ఏర్పాటు చేశానని అదే విధంగా నాతోటి మరికొన్ని స్వచ్ఛంద సంస్థలను పిలిచి నా బాధ్యతగా వారిని సత్కరించుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భాను శ్రీకాంత్ శివయ్య బాలాజీ మరియు వారి మిత్రబృందం పాల్గొన్నారు సుమారుగా 40 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారని ఈ రక్తాన్నంత లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ వారు సేకరించి ప్రమాదంలో ఉన్నవారికి గర్భిణీ స్త్రీలకు క్యాన్సర్ పేషెంట్లకు ఉపయోగపడేలాగా శుద్ధిచేసి వారికి అందిస్తున్నామని పేర్కొన్నారు

# వైసీపీ ప్రభుత్వానికి ఓట్ల ద్వారా బుద్ధి చెప్పాలి

### ఢిల్లీలో జాతీయ నేతలను కలుస్తాం...పార్లమెంట్ లో బిల్లు ను అడ్డుకుంటాం

### రాష్ట్ర గిరిజన సంఘాల నేతలు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 4.( ప్రజాపాలన ప్రతినిధి): నర్సరావు పేట రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి, బోయ, ఇతర బి.సి సామాజికవర్గల వారిని ఎస్టీ జాబితాలోకి చేరుస్తూ మార్చి 24 వతేదీన సి.యం జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి అనివేదికను పార్లమెంట్ కు పంపించటం జరిగింది. ఈ విషయమై నర్సరావు పేటలోని సీపీఐ కార్యాలయంలో గిరిజన పరిరక్షణ కమిటి ఆధ్వర్యంలో ఆదివారం చర్చ గోష్టి కార్యక్రమం జరిగింది. పరిరక్షణ కమిటీ కన్వీనర్ రాష్ట్ర అధ్యక్షులు వి.కోటా నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్ మాట్లాడుతూ ఎస్టీ జాబితాలో ఏదైనా కులాన్ని చేర్చాలి అంటే రాష్ట్ర ప్రభుత్వ సిఫారసు తో పాటు దానికి సంబంధించిన వివరణ మన భారత ప్రభుత్వ రిజిస్టర్ జనరల్ కు తెలియ పరచాలి. ఆ వివరణతో ఏకీభవించాలి. అంతేకాకుండా జాతీయ ఎస్టీ కమిషన్ సిఫార్సులను, మంత్రిత్వ శాఖ వారి అనుమతులను పరిగణంలోకి తీసుకోవాలి.ఇవన్నీ తెలియాలని సి.యం జగన్మోహన్ రెడ్డి రెండు కులలా మధ్య చిచ్చుపెట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అదేవిధంగా ఈ విషయాలపై 1999వ సంవత్సరం లో మార్గ దర్శకాలను జారీ చేసింది.దీని కంటే ముందు1965వ సంవత్సరంలో "లోకూర్" కమిటీ కొన్ని ప్రామాణికలను ప్రభుత్వాల కు సూచించిందన్నారు. ఏ విధంగా అంటే వెనుకబాటుతను ఒకటే సరిపోవడమే కాకుండా సంస్కృతి, ఆదిమ లక్షణాలు, భౌగోళికంగా విడిగా ఉండడం, ఇతర ప్రజలతో కలవడానికి సంకోచం వంటి లక్షణాలు ఉన్న వారిని ఎస్టీ తెగలల్లో చేర్చాల్సి ఉందన్నారు. ఇవన్నీ లేకపోవడం వలన గత ప్రభుత్వ ప్రతిపాదనలను భారత ప్రభుత్వ రిజిస్టర్ జనరల్ తిరస్కరించడమే కాకుండా పలు సూచనలతో కూడిన హెచ్చరికలను జారీ చేసిందని ఈ సందర్భంగా శ్రీనునాయక్ గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచన చేయకుండా ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గీయులైన బోయ, వాల్మీకి,బెంటో,ఒరియా కులస్తులను ఎస్టీ జాబితాలో చేరిస్తామని ప్రకటించడం జరిగింది. ఈ అంశాన్ని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తున్నామని స్వయంగా సి.యం మేచెప్పటమైనది. ఇదంతా రానున్న ఎన్నికల్లో బీసీల ఓట్ల కోసం సి.యం వేసిన ఎత్తుగడ తప్పితే బీసీల మీద ప్రేమ కోసం కాదని చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. ఈ విషయాన్ని బీసీ సోదరులు ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉందని శ్రీను నాయక్ అన్నారు.పలువురు నాయకులు మాట్లాడుతూ సి.యం జగన్మోహన్ రెడ్డి ఎస్టీ రిజర్వేషన్ ల్లో అన్యాయం చేశారని,ప్రధానమైన పథకాలను రద్దు చేశారని మండిపడ్డారు.రాష్ట్ర వ్యాప్తంగా రౌండ్ బుల్ సమావేశాలు నిర్వహించలని, రానున్న ఎన్నికల్లో ఓట్ల ద్వారా బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్ కుమార్ ధర్మ,కుల నిర్మూలనా పోరాట సమితి నాయకులు దుడ్డు ప్రభాకర్,పౌరహక్కుల సంఘం నాయకులు చిలకా చంద్ర శేఖర్,పిడియం నాయకులు వై. వెంకటేశ్వరరావు,పి.కె.సి. నాయకులు బి.కొండా రెడ్డి, పాల్నాడు జిల్లా సిఐటియు జిల్లా నాయకులు ఆంజనేయులు నాయక్,భరత్ బచావో నాయకులు నవజ్యోతి,పి.కె.యం నాయకులు నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న,కె.యన్.పి.యస్ నాయకులు కృష్ణ, ఐధ్వా నాయకురాలు నాగమ్మ బాయి, కుర్రు సంఘం నాయకులు సామ్రాజ్యం, సిపిఐ పాల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి ప్రసాద్ తోపాటు ఆయా సంఘాల నాయకులు, వివిధ పార్టీ లకు చెందిన రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## జై జవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూన్ 4 : ఆనందపురం గ్రామంలో శివాలయం పక్కనున్న కళ్యాణమండపం వద్ద యమ్ వి పి విశాఖపట్నం మెడికవర్ హాస్పిటల్ క్యాన్సర్ ఇనిస్టూట్ వారి సౌజన్యంతో స్త్రీలకు క్యాన్సర్ నిమిత్తం 30 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ 120మందికి బీపీ సుగరు 40మందికి ఇ సి జి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని డాక్టర్ లావణ్య అసిస్టెంట్ మేనేజర్ శ్యామ్ కుమార్ చెప్పడం జరిగింది మరియు హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ సహకారంతో ఉచితంగా 105 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 10మందికి ఆపరేషన్ పడుతుంది అని నిర్ధారించారు మిగిలిన వలకు మందులు పంపిణీ చేశారు గ్రామంలో ఉన్న వృద్ధులు మహిళలు పిల్లలు మొత్తం 300 మందికి పైగా వచ్చి వైద్య సేవలను వినియోగించుకున్నారు అదేవిధంగా ఎండ తీవ్ర ఎక్కువగా ఉండడం వల్ల మెడికల్ క్యాంపుకి వచ్చిన గ్రామస్తులకు చలివేంద్రం మజ్జిక కూడా ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి కొట్యాడ సత్యమూర్తి షినగం పేద రామారావు మీసాల పైడిరాజు కొట్యాడ రెడ్డి బాబు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జై జవాన్ ఫౌండేషన్ అధ్యక్షుడు కుప్ప రాజశేఖర్ వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను సెక్రెటరీ ముడసల కార్తీక్ జనరల్ సెక్రెటరీ కుప్ప లోకేష్ ట్రెజరీ కుప్ప రామలక్ష్మి ఇమంది శ్రీనివాసరావు అప్పారావు శ్రీను సంతోష్ రాజు గణేష్ ఆనంద్ శ్రీను రాము రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఏరువాక పౌర్ణమి పట్టించుకోకుండ రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వనికి బుద్ధి చెప్పాండి - మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : రైతు బాగుంటేనే మన దేశం, రాష్ట్రం బాగుటుందని, కానీ నేడు వైసీపీ ప్రభుత్వం పౌర్ణమి ఏరువాకను పూర్తిగా వదిలి రైతుల పూర్తిగా విస్మరిస్తునరని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం రూరల్ మండలంలోని బోమ్ములూరు గ్రామంలో పౌర్ణమి ఏరువాక సందర్భంగా రైతు సోదరులకు ఏరువాక శుభాకాంక్షలను తెలిపి వ్యవసాయ పరికరాలకు ప్రతేక పూజలు చేసి పనులు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైసీపీ ఉండగా వ్యవసాయం దండగ అంటుందన్నారు. ఏరువాక పౌర్ణమి రాగానే రైతు సోదరులందరూ వ్యవసాయ పనులు చేపట్టడం అనాదిగా మన సాంప్రదాయంగా వస్తుంది కానీ ఈ వైఎస్ఆర్ రాక్షస పరిపాలన వచ్చిన తర్వాత విత్తనం నుంచి విక్రయం వరకు రైతులను ఎన్నో రకాలుగా దోచుకుంటూ, వైసిపి ఉండగా వ్యవసాయం దండగ అనే విధంగా తయారుచేసిందన్నారు. ధాన్యం అమ్మిన రైతన్నలకు ఐదారు నెలలు అయినా ఇంకా డబ్బులు పడని పరిస్థితి నెలకోందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రైతు ఇబ్బంది పడకూడదని రేపు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడంగానే అన్నదాత అనే పథకం ద్వారా రైతులకు ప్రతి ఏటా 20 వేల రూపాయలు ఇచ్చి వారిని ఆదుకోవడమే కాకుండా ఒక పద్ధతి ప్రకారం విత్తనాలు, ఎరువులు అందించడం, పండిన ధాన్యాన్ని మద్దతు ధర 21 రోజుల్లోపు రైతుకి దాన్యం డబ్బు చెల్లించటం ద్వారా రైతుకి వ్యవసాయం పండగ చేయడమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు వాసే మురళి, ప్రధాన కార్యదర్శి అంగడాల వీర్రాజు, నాయకులు శొంటి నాగేశ్వరరావు, అంగడాల శ్రీను, అట్లూరి రమణప్రసాద్, చంద్రాల చిట్టిబాబు, గోర్జి సత్యనారాయణ, గోకవరపు సునీల్ పంద్రాజు సాంబశివరావు, పాలాసి ఉమా, దారపురెడ్డి మణేశ్వరరావు, రెడ్డి అప్పారావు, మధ్యాహ్న నాగరాజు, వసంతవాడ దుర్గారావు, కంచర్ల సుధాకర్ ,శొంటి రామకృష్ణ, షేక్ జానీషరీఫ్, మోహన్, మంగరాజు, పాండు, జగన్, గోవాడ శివ, నేరుసు కాశి, రెడ్డిషణ్ముఖ, సయ్యద్ జబీన్, దొండపాటి మహేష్, నున్న పృధ్వితేజ, తదితరులు పాల్గొన్నారు.

## భారీ బహిరంగ సభకు బిజెపి సమాయత్తం



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి:ఈ నెల 8వ తేదీ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా జీ పర్యటన సందర్భంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడానికి బిజెపి సమాయత్తం అవుతోంది.ఈనేపథ్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సోమువీర్రాజు అమిత్ షా జీ పర్యటన ఏర్పాట్లను సోమువీర్రాజు స్వీయ పర్యవేక్షణ చేస్తున్నారు.మర్రిపాలెం సమీపంలోని శారదా బెకరీ గ్రౌండ్ ను సోమువీర్రాజు నేతృత్వంలో పరిశీలించారు

సోమువీర్రాజు వెంట బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్య నారాయణ రాజు, మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, విశాఖ జిల్లా అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, కాశీ విశ్వనాథ్ రాజు తదితరులు ఉన్నారు.

## ఏలూరు రూరల్ పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి శ్రీనివాసులు



ఏలూరు, జూన్ 04, ప్రజాపాలనప్రతినిధి: సాదారణ తనిఖీలలో భాగంగా ఏలూరు రూరల్ పోలీసు స్టేషన్‌ను ఏలూరు డిఎస్పి ఈ శ్రీనివాసులు తనిఖీలు నిర్వహించారు. స్టేషన్ లోని పలు రికార్డులను డిఎస్పి పరిశీలించి, పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఎస్ఐ లక్ష్మణ్ బాబు ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి, సీజ్ చేసిన వాహనాల వివరాలు ఎస్ఐ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ బోనం ఆది ప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఏరువాక పౌర్ణమి పండగలా జరుపుకోవాలి



చౌడేపల్లి మండలం ప్రజా పాలన ప్రతినిధి :ప్రతి రైతు ఏరువాక పౌర్ణమి పండగలా జరుపుకోవాలని చౌడేపల్లి మండలం 29 చింతమాకులపల్లి నందు రైతులకు పారిశ్రామిక వేత రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి యాట దేవుడు కరుణిస్తే ప్రకృతి కరుణిస్తే రైతే రారాజు ఐతాడని రైతులు దైవభక్తితో భూతయజ్ఞం మానవ యజ్ఞం రైతు యజ్ఞం పండగల జరుపుకోవాలని కృష్ణాజిల్లా సైడు చేస్తారు అయితే రాయలసీమలో కూడా పండగల జరుపుకోవాలని భావిస్తూ రైతు క్షేమంగా ఉంటే మనం బాగుంటాం.

## పేకాట శిబిరంపై దాడి.. ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

ముసునూరు, జూన్ 04, ప్రజాపాలనప్రతినిధి: గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసిన ఘటన. ముసునూరు మండలం సూరేపల్లి గ్రామంలోని ఎన్ఎస్పి కాలువ గట్టు సమీపంలోని అటవీ ప్రాంతంలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు దాడి చేసిన ఐదుగురు పేకాటరాయుళ్ల అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 5 సెల్ ఫోన్లు, 2,88,750 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కుటుంబరావు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కుటుంబరావు తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలోని గ్రామాలలో పేకాట శిబిరాలు జోరుగా సాగుతున్నాయని, వాటికి రాజకీయ నాయకుల అండదండలతో ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. దీనిపై పోలీసు సిబ్బంది ప్రత్యేక దృష్టిసారించి పేకాట శిబిరాలకు అడ్డుకట్ట వేయాలని గ్రామీణ ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

# " ఈ నూనె వాడితే నరకానికి టికెట్ "

**మీ వంటింట్లోనే విషం**

**జిల్లా హెడ్ కోటర్‌లో అధికారులు ఉన్నా తూతూ మంత్రంగా తనిఖీలు**

**కల్తీరాయుల ఆట కట్టించే అధికారే లేడా ?.**

**కల్తీ నూనెలతో ప్రజలు బెంబేలు**

**జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, పలనాడు జిల్లా ఎస్పీ ఉన్న ఆగని కల్తీ వంట నూనెల విక్రయాలు.**

**పట్టుబడినా తమకి నష్టం లేదు అనే ధీమాలో కల్తీ నూనె వ్యాపారులు .**

**నరసరావుపేట నుండి పలు జిల్లాలకు మినీ లారీలలో తరలింపు.**

**రకరకాల బ్రాండ్లతో స్టిక్కర్లు తయారీ.....**

**నిద్రమత్తులో అధికార యంత్రాంగం.**

పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 4 (ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట కల్తీ వంట నూనెలకి అడ్డాగా మారింది. ట్యాంకర్లలో వేరుశనగ, సన్ఫ్లవర్ , పామాయిల్ వంటి నూనెలను కొనుగోలు చేసి వాటిని లీటర్లు, అర లీటర్ ప్యాకెట్లలో నింపి మార్కెట్ లో అమ్ముతారు. అడుగడుగునా కల్తీ..వంట నూనెలనుఆంధ్రప్రదేశ్ లో గుంటూరు , పల్నాడు జిల్లా నరసరావుపేట.పట్టుబడినా తమకి నష్టం లేదు అనే ధీమాలో కల్తీ నూనె వ్యాపారులు .మామూళ్ళ మత్తులో మునిగి ఆ వైపు గా కన్నెత్తి చూడని అధికారులు.ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రం తూతూ మంత్రంగా తనిఖీలు.పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట కల్తీ వంట నూనెలకి అడ్డాగా మారింది. ట్యాంకర్లలో వేరుశనగ, సన్ఫ్లవర్ , పామాయిల్ వంటి నూనెలను కొనుగోలు చేసి వాటిని లీటర్లు, అర లీటర్ ప్యాకెట్లలో నింపి మార్కెట్ లో అమ్ముతారు. ఐతే వంట నూనెల ధరలు ఆకాశాన్ని అంటుతుండటం తో వాటిలో రైస్ బ్రాన్ ఆయిల్ , వైట్ ఆయిల్ వంటి తక్కువ రకం నూనెలు కలిపి మార్కెట్లో విక్రయిస్తున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణంగా వేరుశెనగ నూనె విషయమే తీసుకుంటే ఒక కిలో వేరుశనగలు నుండి 300 నుండి 350 గ్రాముల నూనె వస్తుంది.కిలో వేరుశనగలు 120-140 రూపాయలు వరకు ధర పలుకుతున్నాయి. ఆ లెక్కన కిలో వేరు శెనగ నూనె తయారు కావాలంటే సుమారు 400 రూపాయల విలువ చేశే వేరుశనగలు కావాలి. వీటికి మిల్లులో నూనె తయారీ ఖర్చులు అదనం. కానీ మార్కెట్ లో వేరుశనగ నూనె మాత్రం 140 నుండి 170 రూపాయల మధ్య లభిస్తుంది. ఇది ఎలా సాధ్యం..?? మరో వైపు ప్రముఖ కంపెనీల పేరుతో ఇక్కడే ప్యాకెట్లు తయారు చేయడం, రాష్ట్రం లో ని వివిధ ప్రాంతాల అడ్రస్ లు పెట్టి తయారీ, బ్లెండింగ్ లైసెన్స్ లు , నకిలీ అడ్రస్ లతో మార్కెటింగ్ చేయడం వంటివి ఇక్కడ సర్వ సాధారణం.ప్రజల ఆరోగ్యం పై ప్రభావం చూపడమే కాక వారి జేబులకు చిల్లులు పెడుతున్న కల్తీ నూనె మాఫియా పై కొరఢా ఝుళిపించవలసిన అధికారులు ఆ వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం గమనార్హం.ఎవరి నుండైనా ఫిర్యాదు వస్తే తప్పని సరి పరిస్థితులలో తనిఖీలు చేయవలసిన అధికారులు తూతూమంత్రంగా తనిఖీలు పూర్తి చేసి నూనె అక్రమార్కుల నుండి భారీగా మామూళ్ళు గుంజుకొని కేసులు నీరు గారుస్తున్నారనే విమర్శలూ లేకపోలేదు.గతంలో జిల్లా ఉన్నతాధికారులు ఎక్కడో ఉండే వారు కానీ నరసరావుపేట పట్టణం పల్నాడు జిల్లా కేంద్రం గా మారిన నాటి నుండి వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు అందుబాటులో ఉన్నప్పటికీ కల్తీ నూనె మాఫియాకు మాత్రం కళ్ళెం వేయలేక పోతున్నారనే విమర్శలూ లేక పోలేదు. ఇప్పటి కైనా అధికారులు మామూళ్ళ మత్తు వదిలి అక్రమార్జన కోసం ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న కల్తీ నూనె మాఫియా పై ఖఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కొంతమంది అధికారులు ఆఫీసులో వర్క్ చేసే పాత వారిని తీసే వేసి కొత్తవారిని గుంటూరు నుండి తీసుకువచ్చి వసూళ్లు చేస్తున్నారు. ప్రతి షాపులో మూడు వేల నుండి పదివేల వరకు తనిఖీలు పేరుతో వసూలు చేస్తున్నారు .ఇప్పటికైనా కలెక్టర్ ఈ విషయంలో దర్యాప్తు చేసి కల్తీ నూనె మాఫియాను అరికట్టాలని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థుల టీసీ డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి


## బి డి ఎస్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ డిమాండ్



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : విద్యార్థులు తమ చదువు పూర్తి చేసుకుని మరో పాఠశాలకు లేక కళాశాలకు వెళ్లాలని ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ (టీ సీ) కొరకు విద్యార్థుల తల్లిదండ్రులు అడిగితే డబ్బులు ఇస్తే ఇస్తాము అని ఆదోని ప్రభుత్వ పాఠశాల నెహ్రూ మెమోరియల్ హై స్కూల్ సిబ్బంది చెప్పడం చాలా దుర్మార్గపు చర్య అని బీ డి ఎస్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ తెలియజేసారు విద్యార్థుల తల్లిదండ్రులు ఎందుకు డబ్బులు అనే ప్రశ్నించడం తో నాడు నేడు కార్యక్రమంలో దశలవారీగా డబ్బులు వస్తున్నాయి మా ఇబ్బందులు మాకు ఉన్నాయి అని ఘాటుగా సమాధానం ఇచ్చారు మా మా సమస్యలు మాకు ఉన్నాయి ఎవరికి చెప్పాలి మా ఘోష ప్రభుత్వానికి వినిపించదు కానీ మేము డబ్బులు తీసుకున్నాం అనే విషయం మాత్రం కనిపిస్తుంది ఎవరికి చెప్తారో చెప్పుకోండి అని వ్యగంగా సమాధానం ఇచ్చారు దీనిపై బీడీ ఎస్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే సంబంధిత అధికారులు సబ్ కలెక్టర్ గారు నెహ్రూ మెమోరియల్ ప్రిన్సిపల్ సిద్ధిక్ ను సస్పెండ్ చేయాలని భవిష్యత్తులో అలాంటి పనులు చేసే మిగితా పాఠశాల యాజమాన్యాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలియజేసారు లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి వివిధ ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు

# భావానికి తగిన భాషను సంక్షిప్తంగా వాడండి

## రాష్ట్ర కమ్యూనికేషన్ సలహాదారు జి.వి.డి. కృష్ణ మోహన్




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : భాషను సంక్షిప్తంగా వాడుకోవడం ప్రస్తుత జర్నలిజం శైలి కి అత్యంత అవసరమని రాష్ట్ర కమ్యూనికేషన్ సలహాదారు జి.వి.డి. కృష్ణ మోహన్ అన్నారు. సి. రాఘవాచారి మీడియా అకాడమీ అద్వర్యం లో ప్రతి శనివారం నిర్వహించే ఆన్ లైన్ అవగాహన తరగతుల్లో ప్రత్యేక ప్రసంగం చేశారు. "భాషా పరిజ్ఞానం – పదునైన భాష వాడకం" అనే అంశం పై మాట్లాడుతూ పేజీలు పేజీలు చదివే ఓపిక లేని రోజుల్లో మన భావాన్ని సాధ్యమైనంత సంక్షిప్త పదాల్లో వ్యక్తం చేయడం ముఖ్యమన్నారు. పక్షి కూత అంతటి స్వల్ప పరిమాణంలో "ట్విట్టర్" వంటి, డిజిటల్ వేదికలు సమాచారాన్ని చేర వేస్తోన్న ప్రస్తుత పరిస్థితులు మనకు సంక్షిప్తత అవసరాన్ని నొక్కి చెపుతున్నాయన్నారు. ట్విట్టర్, పేస్ బుక్ వంటి డిజిటల్ మాధ్యమాలకు ప్రజల ఆమోదం రోజు రోజు కు ఎక్కువ అవుతోందన్నారు. దీనికి ప్రధాన కారణం క్షణం తీరిక లేని పనిఒత్తిడి, పఠనాసక్తి రోజు రోజు కు తగ్గిపోతుండడం కారణాలు అని ఆయన పేర్కొన్నారు. వార్త రాసేటపుడు, ఎడిటింగ్ చేసేటపుడు ఈ అంశాన్ని పరిగణన లోకి తీసుకోవాలని సూచించారు. 1990 దశకంలో విద్యార్ధి ఉద్యమాలు, సామాజిక ఉద్యమాల నేపాధ్యం నుంచి జర్నలిజం లో ప్రవేశించిన వారు భాష పై పట్టుకలిగి ఉండేవారన్నారు. 1990 దశకంలో విద్యార్ధి ఉద్యమాలు, సామాజిక ఉద్యమాల నేపాధ్యం నుంచి జర్నలిజం లో ప్రవేశించిన వారు భాష పై పట్టుకలిగి ఉండేవారన్నారు. వీరికి ఆయా సమాజాలపై, వ్యవస్థలపై, భాషపై, పూర్తి అవగాహన ఉండేదని, వారి భావ వ్యక్తీకరణ అవసరమైన స్థాయి లోనే సంక్షిప్తంగా, సరళంగా వుంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం బి.టెక్ చదివిన వారు జర్నలిజం రంగం లోకి వస్తున్నారని, ఇది ఆహ్వానించదగ్గ పరిణామమని ఆయన అన్నారు. అయితే, ప్రింట్, ఎలెక్ట్రానిక్, డిజిటల్ మీడియా కు రాయడంలో మరిన్ని మెళుకువలు వీరు నేర్చుకోవాల్సివుంటుందన్నారు. భాష పరమైన సామెతలు, జాతీయాలు, నుడికారాలు పై అధ్యయనం చేయాలని సూచించారు. ఇందుకు పుస్తకాలు చదవడం చాలా అవసరమన్నారు. . బూదరాజు రాధాకృష్ణ, తల్లాప్రగడ సత్యన్నారాయణ మూర్తి వంటి భాషావేత్తలు రచించిన పుస్తకాలు ఇందుకు దోహద పడతాయన్నారు. తెలుగు, ఆంగ్ల పదాల నిఘంటువులు జర్నలిస్టులు ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తాము వ్రాసిన వార్తను తిరిగి సంక్షిప్తం చేసేందుకు ప్రయత్నించడం వల్ల సంక్షిప్తంగా వ్రాయడం అలవాడుతుందన్నారు. అందరికీ అర్ధమయ్యే "పదాలు" వాడడవే ముఖ్యంగాని, ప్రామాణికమనే భ్రమలో పదాలను తెలిగించడం సరైనది కాదన్నారు. తెలుగు భాషలో కొన్ని పదాలు ఇతర భాషలనుంచి స్వీకరించి మన వ్యవహారికంలోకి వచ్చాయన్నారు. అర్ధవంతంగా పదాలను మనం వాడుతున్నామా లేదా అనేది మాత్రం ప్రధానమన్నారు. వ్యవహారికం లో వున్న ఆంగ్ల, సంస్కృత, ఇతర భాషా పదాలను అలాగే వాడడం తప్పుకాదన్నారు. మనం రాస్తోన్నభాష పామరులకు, కొద్దిపాటి అక్షరాస్యులకు అర్ధమయితే చాలన్నారు. ఎక్కువ మంది మాట్లాడే భాషలో వేరువేరు ప్రాంతాలకు వేరువేరు మాండలికాలుండడం సహజమన్నారు. ఆయా ప్రాంతాల్లో అర్ధమయ్యే మాండలికాలను వాడడం కూడా తప్పు కాదన్నారు. కుల వృత్తులనుంచి అనేక పదాలు భాషలోకి ఇమిడి పోయాయని, "చక్రం తిప్పుతున్నాడు" లాంటి అనేక పదాలు మన వాడుకలో నిత్యం దొర్లుతుండడం మనం చూస్తుంటామని అన్నారు. ఇలా భాష మన సంస్కృతిలో ఒక భాగమైపోయిందన్నారు. తెలుగు లో తర్జుమా చేసి పదాలను క్లిష్టం చేసి, ప్రజలకు భాషను దూరంచేయొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. మనం పెరిగిన ప్రాంతం లోని భాష, మాండలికాల ప్రభావం మనపై జీవితాంతం ఉంటుందన్నారు. జర్నలిజం వృత్తిని ఉద్యోగం గా ఎంచుకుని పనిచేస్తున్న సమయంలో తాను "తెలుగు భాష" మీద పట్టు పెంచుకోవాలనుకు ని అనేక పుస్తకాలను అధ్యయనం చేశానని ఆయన చెప్పారు. భాషకు, మాండలికాలు, సామెతలు, నుడికారాలు సంబంధించి తెలిపే అనేక పుస్తకాలను ఇప్పటికీ లైబ్రరి నుంచి తెచ్చుకుని చదువుతానని చెప్పారు. జర్నలిస్టు లకు పట్టుదల, కమిట్ మెంటు వుంటే రాణింపు ఉంటుందని తెలిపేందుకు తాము ఉదాహరణ అని ఆయన చెప్పారు. జర్నలిస్టులను తమతో సమానంగా ఉన్నతికి తీసుకుపోయే సంస్కారం ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన రెడ్డి స్వంతం అన్నారు. అనేక మంది జర్నలిస్టులతో పాటు తమకు ప్రభుత్వం లో ఉన్నత స్థానం కల్పించిన ముఖ్య మంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలకు సామాజిక, ఆర్ధిక అభివృద్ధి కల్పించడం లో శ్రీ వై.ఎస్. జగన్ మోహన రెడ్డి శ్రీ రాముడైతే, తాను భక్తరామదాసులాంటి వాడిని అని ఆయన అన్నారు. జర్నలిజం కెరీర్ గా ఎంచుకోవడంతో పాటు, ఆ వృత్తిలో రాణించాలనే తపన, పట్టుదల వున్నవారిని ఎవరూ ఆపలేరన్నారు. అక్షరాన్ని సరిగ్గా ఉపయోగించుకుని, భావానికి పదును పెట్టగలిగితే, అవకాశాలు అపారమని ఆయన అన్నారు. ఎప్పటికప్పుడు సమాజపరమైన, కుటుంబపరమైన, భాషా పరమైన మార్పులను, గమనిస్తూ, జర్నలిజం ను ఆచరణాత్మక "సోషల్ ఇంజనీరింగ్" గా భావించాలని ఆయన సూచించారు.

అంతకు ముందు ఉదయం 8 నుంచి 9 గంటల వరకు "నేటి ప్రసార మాధ్యమాలు" అనే అంశం పై దూరదర్శన్ రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ప్రత్యేక ప్రసంగం చేశారు.

ఈ ఆన్ లైన్ అవగాహన సదస్సు కు మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు అధ్యక్షత వహించారు. కోర్సు డైరెక్టర్ ఎల్.వి.కె. రెడ్డి వక్తలను పరిచయం చేశారు. మీడియా అకాడమీ కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్ బాబు సమన్వయకర్తగా వ్యవహరించారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బలరామ్



చీరాల, జూన్ 04, ప్రజాపాలన : చీరాల నియోజకవర్గంలో పలుచోట్ల జరుగుతున్న అభివృద్ధి పనులను చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి పరిశీలించారు. దండుబాట నుండి, స్వర్ణ రోడ్డు వెళ్ళు మార్గంలో, డ్రైనేజీ-2 దగ్గర జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, త్వరిత గతిన పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇ.ఇ. మురళి కృష్ణ,డి.ఇ. డీవీ సుబ్బారావు, జె.ఇ లు,చిట్టి వాద రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వసతులు, అత్యాధునిక సాంకేతికతతో డాక్టర్ శివప్రసాద్ హృదయాలయ ప్రారంభోత్సవంలో పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ ఎ. గోపాలకృష్ణ గోఖలే

డాక్టర్ శివప్రసాద్ హృదయాలయ అధినేత డాక్టర్ పి.వి. శివప్రసాద్



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ప్రతి గుండె చప్పుడు అమూల్యమైనదని, గుండె వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రఖ్యాత గుండె శస్త్రచికిత్స నిపుణులు, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ ఎ. గోపాలకృష్ణ గోఖలే అన్నారు. నగరంలో నూతనంగా నెలకొల్పిన డాక్టర్ శివప్రసాద్ హృదయాలయను ఆదివారం ఆయన ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, వైసీపీ తూర్పు నియోజకవర్గ ఇంచార్జి దేవినేని అవినాష్, నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, జెడ్పీ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ గోపాలకృష్ణ గోఖలే మాట్లాడుతూ, గుండెపోటు లక్షణాలను గుర్తించిన వెనువెంటనే వైద్య చికిత్స తీసుకోవాలని అన్నారు. గుండెపోటు వచ్చిన అనంతరం మొదటి మూడు గంటల సమయం అత్యంత కీలకమైనదని, తొలి గంట వ్యవధిలో చికిత్స అందిస్తే మెరుగైన ఫలితాలను సాధించవచ్చని చెప్పారు. హాస్పిటల్ అధినేత డాక్టర్ పి.వి. శివప్రసాద్ మాట్లాడుతూ, గడచిన 18 సంవత్సరాలుగా కోస్తాంధ్ర ప్రజలకు మెరుగైన హృద్రోగ చికిత్సలను అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 20 వేలకు పైగా క్యాథ్ ప్రొసీజర్లు, ఆరువేలకు పైగా ఓపెన్ హార్ట్ సర్జరీలు, సంక్లిష్టమైన యాంజియోప్లాస్టీలు, బైపాస్ సర్జరీలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాస్మెటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ ఎన్.ఆర్. శిరీష, బ్లూ బెల్ ఎండీ ఘంటా శివ సీతారాం, విటెస్కో టెక్నాలజీ ఎస్ఏపీ కన్సల్టెంట్ ఎన్. వినయ్ బాబు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంపై అన్ని కలెక్టరేట్లలో కంట్రోల్ రూముల ఏర్పాటు

### విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి జూన్ 04 : ఒడిశా లో జరిగిన రైలు ప్రమాదం బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు అన్ని కలెక్టరేట్లలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. అదివారం ఉదయం విశాఖ జిల్లా కలెక్టరేట్లో రైలు ప్రమాద సంఘటనపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరు వెంకట నాగేశ్వరరావు, తి.తి.దే చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున, పోలీసు కమిషనర్ త్రివిక్రమ్ వర్మ , శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి లతో కలిసి పత్రికా విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో విజయవాడ లో అధికారులతో సమీక్ష నిర్వహించారని, వారి ఆదేశములననుసరించి రైలు ప్రమాద సంఘటనలో మన రాష్ట్రానికి సంబంధించి క్షతగాత్రులు , చనిపోయిన వారు , ప్రమాదానికి గురైన వారిని గాని సురక్షితంగా తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించేందుకు, చనిపోయిన వారిని వారి బంధువులకు అప్పగించుటకు పూర్తి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశంతో ఇప్పటికే రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ముగ్గురు ఐఏఎస్ అధికారులు మరియు ముగ్గురు ఐ.పి.యస్ అధికారుల బృందం ఒడిశా లోని రైలు ప్రమాద స్థలం చేరుకుని పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా రైలు ప్రమాద సంఘట నుండి బైటపడి విశాఖపట్నం చేరుకున్న 7గురు భాదితులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున రవాణా ఖర్చుల నిమిత్తం యం .సత్యం నకు 30 వేల రూపాయల చెక్కును మంత్రి అందజేసారు.

## రష్యా నుంచి చౌక చమురు దిగుమతిలో మరో రికార్డు

న్యూఢిల్లీ : రష్యా నుంచి చౌక ధరకు చమురును దిగుమతి చేసుకోవడంలో భారత దేశం రికార్డు సృష్టిస్తోంది. సౌదీ అరేబియా, ఇరాక్, యూఏఈ, అమెరికాల నుంచి దిగుమతి చేసుకుంటున్న మొత్తం చమురు కన్నా ఎక్కువగా మే నెలలో దిగుమతి చేసుకుంది. ఇది ఏప్రిల్ నెలలో దిగుమతి చేసుకున్నదాని కన్నా 15 శాతం ఎక్కువ. మే నెలలో రోజుకు సగటున 1.96 మిలియన్ బ్యారళ్ల చమురును దిగుమతి చేసుకుంది. ఎనర్జీ కార్గో ట్రాకర్ వోర్టెక్సా ఈ వివరాలను వెల్లడించింది. మే నెలలో భారత దేశం వివిధ దేశాల నుంచి దిగుమతి చేసుకున్న క్రూడాయిల్‌లో దాదాపు 42 శాతం కేవలం రష్యా నుంచి దిగుమతి చేసుకుంది. ఇటీవలి సంవత్సరాల్లో ఓ దేశం ఇంత పెద్ద మొత్తంలో చమురును దిగుమతి చేసుకోవడం ఇదే మొదటిసారి. ఈ నేపథ్యంలో మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి దిగుమతులు తగ్గుతుండటం గమనార్హం. సౌదీ అరేబియా నుంచి దిగుమతులను పరిశీలించినపుడు మే నెలలో 5,60,000 టన్నుల చమురును భారత్ దిగుమతి చేసుకుంది. ఇది 2021 ఫిబ్రవరితో పోల్చుకుంటే చాలా తక్కువ. పెట్రోలియం ఎగుమతి దేశాల కూటమి ఒపెక్ నుంచి భారత దేశం అత్యధికంగా చమురును దిగుమతి చేసుకుంటూ ఉండేది. కానీ మే నెలలో ఈ దేశాల నుంచి కేవలం 39 శాతం మాత్రమే దిగుమతి చేసుకుంది. ఇంత తక్కువ చమురును ఈ దేశాల నుంచి గతంలో దిగుమతి చేసుకున్న దాఖలాలు లేవు. గతంలో భారత్ అవసరాల్లో 90 శాతం వరకు ఈ దేశాల నుంచే దిగుమతి చేసుకునేది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం నేపథ్యంలో పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించాయి. దీంతో రష్యా రాయితీ ధరకు చమురును ఎగుమతి చేస్తోంది. దీని నుంచి భారత్ ప్రయోజనం పొందుతోంది. ఏప్రిల్‌లో రష్యా నుంచి చమురు మన దేశానికి రావడానికి అన్ని ఖర్చులతో కలుపుకుని ఒక బ్యారెల్ ధర 68.21 డాలర్లు. అదే నెలలో సౌదీ అరేబియా నుంచి వచ్చిన ఒక బ్యారెల్ క్రూడాయిల్ ధర 86.96 డాలర్లు. కాగా ఇరాక్ నుంచి వచ్చిన ఒక బ్యారెల్ చమురు ధర 77.77 డాలర్లు. మే నెలలో క్రూడాయిల్ ధరలు ఇంకా వెల్లడికాలేదు. రష్యా నుంచి చమురు దిగుమతులను యూరోపియన్ యూనియన్ డిసెంబరులో నిషేధించింది. దీనిని భర్తీ చేసుకోవడం కోసం రష్యా మన దేశానికి పెద్ద ఎత్తున క్రూడాయిల్‌ను విక్రయిస్తోంది.

# ఫెడరల్ స్ఫూర్తి దెబ్బతింటోందా..?

కేంద్రం, రాష్ట్రాల మధ్య టామ్ అండ్ జెర్రీ గేమ్ స్టార్ట్ అయింది. ఒకదాన్ని మరొకటి లెక్కచేయట్లేదు. గతంలో ఎన్నడూ లేనంతటి ఘర్షణ నెలకొన్నది. నీతి ఆయోగ్ సమావేశానికి పదిమంది ముఖ్యమంత్రులు ఆబ్సెంట్ అయ్యారు. పార్లమెంటు కొత్త భవనం ఓపెనింగ్‌కు కూడా ఇరవై పార్టీలు దూరంగానే ఉండిపోయాయి. ప్రధాని మోడీ వైఖరికి నిరసనగానే ఇదంతా జరిగింది. రాష్ట్రాలను కలుపుకు పోవడంలో మోడీ విఫలమయ్యారనేది సుస్పష్టం. కేంద్రానికి సహకరించేది లేదని ప్రాంతీయ పార్టీలూ అంతే స్పష్టమైన మెసేజ్‌ను పంపాయి. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇలాంటి కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రాజకీయ పార్టీలన్నీ సహకార సమాఖ్య స్ఫూర్తి గురించి నీతులు చెప్పేవే. కానీ ఆచరణలో మాత్రం అవే తూట్లు పొడుస్తున్నాయి. కేంద్రంలో, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు ఒకదానిపై మరొకటి పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం చేస్తున్నదనేది ప్రాంతీయ పార్టీల బలమైన ఆరోపణ. రాష్ట్రాలకు సహకారం అందించడంలో రాజకీయ పక్షపాతం చూపిస్తున్నారంటూ మోడీపై నాటిగానే విమర్శలు గుప్పిస్తున్నాయి. చాలాకాలంగా ఇలాంటివి వినిపిస్తున్నా ఇప్పుడు పరాకాష్టకు చేరుకున్నాయి. మోడీకి వ్యతిరేకంగా బీజేపీయేతర పార్టీలన్నీ జట్టు కట్టడానికి భూమిక సిద్ధం చేసుకుంటున్నాయి. పార్లమెంటు నూతన భవనం ప్రారంభోత్సవాన్ని బహిష్కరిస్తున్నట్లు ఇరవై విపక్ష పార్టీలూ సంయుక్తంగానే ప్రకటించాయి. రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభం జరగాలని పట్టుబట్టాయి. అంతకుముందు సైతం దర్యాప్తు సంస్థలను మోడీ దుర్వినియోగం చేస్తున్నారంటూ 14 విపక్ష పార్టీలు ఏకమై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుతో యాంటీ మోడీ టీమ్ మరింత బలపడింది. ఈ ఏడాది చివర్లో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత మరికొన్ని కొత్త సమీకరణాలు తెరమీదకు రాక తప్పదు. మోడీ హయాంలో కోఆపరేటివ్ ఫెడరలిజం మంటగలిసిందనే విమర్శలు కేసీఆర్ సహా చాలామంది నుంచి వినిపించాయి. గవర్నర్ వ్యవస్థను తప్పుపడుతున్నాయి. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న పార్టీల నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను మోడీ ఉసిగొల్పుతున్నారని, దాడులతో లొంగదీసుకోడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తున్నాయి. అన్ని పార్టీల్లోనూ అవినీతి కామన్ కావడంతో మోడీ ఈ అస్త్రాన్ని ఎంచుకున్నారు. చివరకు విపక్షాలను ఏకం చేసింది కూడా సీబీఐ, ఈడీ దాడులే. దర్యాప్తు సంస్థలను నిలువరించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన 14 పార్టీల్లో బీఆర్ఎస్ కూడా ఒకటి. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఆ పార్టీ నేత చిదంబరం, డీకే శివకుమార్ మొదలు కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత వరకు అందరూ ఈడీ, సీబీఐ ఎంక్వయిరీలకు హాజరైనవారే. మమతా బెనర్జీ మేనల్లుడు, లాలూ ప్రసాద్ కుమారుడు, ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ సమీప బంధువులు, ఉద్ధవ్ థాక్రేకు కుడిభుజంగా ఉన్న నేతలు.. ఇలా పదుల సంఖ్యలో అవినీతి ఆరోపణల్లో పీకల్లోతు కూరుకుపోయినవారే. కర్ణాటక సీఎంగా ఉన్న బీజేపీ కురువృద్ధుడు ఎడ్యూరప్ప ఈ ఆరోపణలతోనే పదవి పోగొట్టుకున్నారు. తాజాగా ముగిసిన ఎన్నికల్లోనూ కాంగ్రెస్ తెరపైకి తెచ్చిన 40% కమిషన్ స్లోగన్‌తో బీజేపీ అధికారాన్ని కోల్పోయింది. అటు మోడీ, ఇటు కేసీఆర్ సెక్యులర్ అనే చెప్పుకుంటున్నారు. ఎవరు ఎంత ఎక్కువ సెక్యులర్ అనే కొలమానాలు అక్కర్లేదు. పార్లమెంటు ప్రారంభోత్సవం సందర్భంగా సర్వమత ప్రార్థనలు జరిగాయి. కానీ సెక్రటేరియట్ ప్రారంభోత్సవంలో అవి కనిపించలేదు. కేవలం ఒక మతానికి సంబంధించిన యజ్ఞాలు, పూజలకే పరిమితమైంది. బీజేపీకి హిందుత్వ ముద్ర ఉండడంతో ఓటు బ్యాంకు పాలిటిక్స్‌లో భాగంగా కేసీఆర్ పోటీ పడుతున్నారు. గత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా హిందుగాళ్ళు.. అంటూ కేసీఆర్ చేసిన కామెంట్లతో కరీంనగర్ సిట్టింగ్ చేజారిపోయింది. అంతకుముందు ఒక్క ఎంపీ సీటు ఉంటే ఆ ఎన్నికల్లో బీజేపీ బలం నాలుగు సీట్లకు పెరిగింది. బీఆర్ఎస్ మాత్రమేకాక అనేక ప్రాంతీయ పార్టీలు బీజేపీతో రాజకీయంగా ఢీకొంటున్నాయి. పార్లమెంటు ఎన్నికల వరకూ ఇలాంటి సర్కస్ ఫీట్లు చాలా కనిపిస్తాయి. ఫలితాల తర్వాత ఆ పార్టీల మధ్య ఐక్యత అలాగే కొనసాగుతుందా మళ్లీ కేంద్రంలో మోడీ అధికారంలోకి వస్తే ఆయనకు వ్యతిరేకంగా ఈ రాజకీయ పోరు కంటిన్యూ అవుతుందా? అధికారం కోల్పోయిన కాంగ్రెస్‌తోనే కలిసి ఉంటాయా? ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆశించిన పదవులు, మంత్రివర్గంలో పోర్టుఫోలియోలు రాలేదనే అసంతృప్తితో బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ మొదలవుతాయా? సంకీర్ణ ప్రభుత్వం స్థిరంగానే ఉంటుందా ఇలాంటి అనేక సందేహాలకు వచ్చే ఏడాది జూన్ తర్వాత సమాధానం లభిస్తుంది.

## రైల్వేల చరిత్రను మార్చేసిన మోడీ సర్కార్

ముంబై, జూన్ 4 :తొమ్మిదేళ్ల కాలంలో భారతదేశం ఒక గేమ్ ఛేంజర్‌గా మారిన వేగం, స్థాయిలో మౌలిక సదుపాయాల కార్యాచరణను చూసింది. ఫలితంగా దేశంలో రోడ్డు, రైలు, నీరు, వాయు కనెక్టివిటీ పెరిగింది. భారతదేశం మొత్తం మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు, మల్టీమోడల్ కనెక్టివిటీని మెరుగుపరచడం కోసం మోదీ పాలనలోని మంత్రిత్వ శాఖలు, సంబంధిత విభాగాలలో సమగ్ర ప్రణాళిక కోసం ఒక ప్రత్యేకమైన, పరివర్తనాత్మక విధానాన్ని నరేంద్ర మోదీ ప్రభుత్వం పీఎం గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ ప్రారంభించింది. వందేభారత్ రైళ్లు 'మేక్ ఇన్ ఇండియా' విజయగాథకు ప్రతీకగా నిలిచిన నేడు. గత తొమ్మిదేళ్లలో 74 విమానాశ్రయాలను నిర్మించి, అమలు చేయడం మన ముందున్న ఆశావహులకు సంకేతం. ఒకవైపు భారతీయ రైల్వేలు 100 శాతం విద్యుదీకరణ దిశగా పయనిస్తుంటే.. మన జాతీయ రహదారుల నిర్మాణం మార్చి 2014లో 91,287 కి.మీల నుంచి ప్రస్తుతం దాదాపు 1,45,155 కి.మీలకు పెరిగింది. భారతదేశం ఇన్‌స్టాల్డ్ పవర్ జనరేషన్ కెపాసిటీ 66 శాతం పెరిగింది. గత తొమ్మిదేళ్లలో ఇంధనంపై వ్యయం 4.5 రెట్లు పెరిగింది. మన రైల్వేల విషయానికి వస్తే, భారతదేశంలోని ధమనుల నెట్‌వర్క్, అనేక ఆకట్టుకునే గణాంకాలు గుర్తుకు వస్తాయి. 272 శాతం పెరుగుదల, రైల్వే ట్రాక్‌ల విద్యుదీకరణ 548 శాతం మెరుగుదల, 16, కోచ్ ఫ్లీట్‌కు ప్రయాణ వేగం, సౌకర్యాన్ని పెంచడానికి మరో 289 కోచ్‌లు జోడించబడుతున్నాయి. ఈ విశేషమైన ఉదాహరణలలో గతి శక్తి ఉత్తమంగా కనిపిస్తుంది.

మెట్రో రైళ్లు సామూహిక రవాణాలో విప్లవాత్మక మార్పులు

20 నగరాల్లో సుమారు 845 కిలోమీటర్ల మెట్రో రైలు మార్గాలు పనిచేస్తున్నాయి

వివిధ నగరాల్లో సుమారు 991 కిలోమీటర్ల మెట్రో రైలు ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి

మెట్రో రవాణా నెట్‌వర్క్ ఉన్న నగరాలు 2014లో 5 నుండి 20కి పెరిగాయి.

రైల్వే మౌలిక సదుపాయాల్లో ప్రపంచ స్థాయి

ఆదర్శ్ స్టేషన్ పథకం కింద ఇప్పటివరకు 1,218 రైల్వే స్టేషన్లు అప్‌గ్రేడ్ చేయబడ్డాయి

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 1,275 రైల్వే స్టేషన్‌లు అభివృద్ధి చేయబడుతున్నాయి

భారతీయ రైల్వే బ్రాడ్ గేజ్ నెట్‌వర్క్‌లోని అన్ని మానవరహిత లెవల్ క్రాసింగ్‌లు తొలగించబడ్డాయి




భారతీయ రైల్వేలోని 173 రైల్వే స్టేషన్‌లకు ఎస్కలేటర్లు

ప్రమాదాలు తగ్గించేందుకు 'కవచ్'..

బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడంతోపాటు రైలు ప్రమాదాలను అరికట్టడంపై దృష్టి సారించామని రైల్వే మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. "రైల్ ప్రమాదాలను సహించకుండా, రైల్వేలలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడింది. భద్రతకు తీవ్ర ముప్పుగా ఉన్న మానవరహిత రైల్వే క్రాసింగ్‌లను తొలగించేందుకు మంత్రిత్వ శాఖ పనిచేసింది" అని అధికారి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 9 ఏళ్లు పూర్తి చేసుకుంది. దీనిపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడారు. ప్రధాని మోదీ రాజకీయాల దిశను మార్చారు.. రైల్వేల చిత్రపటాన్ని మార్చేశారు.. 60 ఏళ్లలో 30 వేల కి.మీలు కూడా లేని రైలుమార్గం గత 9 ఏళ్లలో 35 వేల కి.మీలుగా మారింది. 9 సంవత్సరాల క్రితం, ప్రతిరోజూ మొత్తం 3 నుండి 4 కి.మీ కొత్త ట్రాక్‌లు తయారు చేయబడ్డాయి. ఇప్పుడు ఈ సంఖ్య 14 కి.మీ.కు పెరిగింది. నేడు, రెవెల్ స్టేషన్‌లో పరిశుభ్రత, టాయిలెట్ సౌకర్యాలు ఇప్పటికే ఉన్నాయి." 2014కి ముందు ఈశాన్య రైల్వేలకు రూ. 2,000 కోట్లు కేటాయించగా, మోదీ ప్రభుత్వంలో ఈ కేటాయింపు రూ. 10,200 కోట్లకు పెరిగింది. రైల్వేలు అన్ని విధాలా ఊపందుకున్నాయి. టెక్నాలజీ , టెలికామ్‌లో చూస్తే, 5ఉ గత 8 నెలల్లో రెండు లక్షల సైట్‌లుగా మారింది. ఇతర దేశాలతో పోలిస్తే, 4 సంవత్సరాలలో లక్ష సైట్‌లు, పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం, ఇది వేగంతో ఉంది. 5ఉ ఇన్‌స్టాల్ చేయబడుతోంది, ఒక నిమిషంలో కొత్త టవర్ ప్రత్యక్ష ప్రసారం కానుంది. దేశంలో దాదాపు 350 జిల్లాలు కవర్ చేయబడ్డాయని అన్నారు కేంద్ర మంత్రి.

## నేనే నెంబర్ వన్-ఎలాన్ మస్క్



వాష్టింగ్టన్, జూన్ 4 :టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ మరోసారి ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడిగా మారారు. ఫ్రెంచ్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్‌ను దాటి ఫస్ట్ ప్లేస్‌లోకి దూసుకెళ్లారు. గత కొన్నాళ్లుగా మస్క్ మామ సంపద పెరిగింది. అదే సమయంలో, బెర్నార్డ్ ఆర్నాల్ట్ ఆస్తుల విలువ తగ్గింది. పారిస్ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో, బెర్నార్డ్ ఆర్నాల్ట్‌కు చెందిన ఎల్వీఎంహెచ్ కంపెనీ షేర్లు 2.6 శాతం క్షీణించాయి. ప్రపంచంలోని టాప్-500 రిచ్చెస్ట్ పీపుల్ లిస్ట్ అయిన బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో అగ్రస్థానం కోసం ఈ ఏడాది ఎక్కువ పోటీ కనిపించింది. కొన్నిసార్లు ఎలాన్ మస్క్, మరికొన్నిసార్లు బెర్నార్డ్ ఆర్నాల్ట్ టాప్-1 పొజిషన్‌లోకి వచ్చారు. ఈ ఏడాదిలో ఎక్కువ కాలం పాటు బెర్నార్డ్ ఆర్నాల్ట్ పైచేయి సాధించగా, ఎలాన్ మస్క్ రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఫ్రెంచ్ వ్యాపార దిగ్గజం బెర్నార్డ్ ఆర్నాల్ట్ వయస్సు 74 సంవత్సరాలు. గత ఏడాది డిసెంబర్‌లో, మస్క్‌ను దాటి ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు అయ్యారు. ప్రపంచ ప్రసిద్ధ లగ్జరీ బ్రాండ్‌లను ఉత్పత్తి చేసే ఎల్వీఎంహెచ్ కంపెనీ ఆర్నాల్ట్ సొంతం. లూయిస్ విట్టన్, ఫెండి, హెన్నెస్సీ సహా చాలా బ్రాండ్‌లు బెర్నార్డ్ ఫ్యాక్టరీ నుంచి బయటకు వస్తాయి. బ్లూమ్‌బెర్గ్ రిపోర్ట్ ప్రకారం, చైనా వంటి ముఖ్యమైన మార్కెట్‌లో ఆర్థిక వృద్ధి మందగమనంతో, లగ్జరీ ఉత్పత్తుల రంగం దిగాలు పడింది. ఆ ఎఫెక్ట్‌తో, ఏప్రిల్ నుంచి ఎల్వీఎంహెచ్ షేర్లు సుమారు 10 శాతం పడిపోయాయి. ఒకానొక సమయంలో, బెర్నార్డ్ ఆర్నాల్ట్ నికర విలువ ఒకే రోజులో 11 బిలియన్ డాలర్లు తుడిచి పెట్టుకుపోయింది. పారిస్ స్టాక్ ఎక్స్ఛేంజీలో, బుధవారం ట్రేడింగ్‌లో ఎల్వీఎంహెచ్ షేర్ల నష్టం కారణంగా మొత్తం ఆస్తుల విలువలో 5.25 బిలియన్ డాలర్లు తగ్గింది. ఇప్పుడు, బెర్నార్డ్ ఆర్నాల్ట్ మొత్తం ఆస్తుల విలువ 186.6 బిలియన్ డాలర్లు. ప్రస్తుత పతనం కంటే ముందు ఎల్వీఎంహెచ్ షేర్లు రాణించడంతో ఈ ఏడాదిలో ఈ కుబేరుడి సంపద 24.5 బిలియన్ డాలర్లు పెరిగిందితాజాగా, ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడి కిరీటం నెత్తికెత్తుకున్న ఎలాన్ మస్క్ నికర విలువ 192.3 బిలియన్ డాలర్లకు పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్ ఇండెక్స్ ప్రకారం, ఎలాన్ మస్క్ మొత్తం ఆస్తులు బుధవారం నాడు 1.98 బిలియన్ డాలర్లు పెరిగాయి. ఈ ఏడాది అతని మొత్తం ఆస్తుల విలువ 55.3 బిలియన్ డాలర్లు పెరిగింది. టెస్లా షేర్లు బాగా పుంజుకోవడంతో మస్క్ సంపద పెరిగింది. మస్క్ మామ మొత్తం ఆస్తుల్లో 71 శాతం వాటా టెస్లా షేర్ల నుంచే వస్తుంది. ఈ షేర్లు ఈ సంవత్సరంలో 66 శాతం ర్యాలీ చేశాయి.

## మోడీ అమెరికా టూర్ పై ఆసక్తి


న్యూయార్క్, జూన్ 4:ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన ఖరారైన విషయం తెలిసిందే. జూన్ నెలలో ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. అధ్యక్షుడు జో బిడెన్, ఆయన భార్య జిల్ బిడెన్ తో కలిసి ప్రధాని మోడీకి ఆతిథ్యం ఇవ్వనున్నారు. ఈ విషయాన్ని వైట్‌హౌస్ బుధవారం వెల్లడించింది. జూన్ 22న ప్రధాని మోడీ కోసం వైట్‌హౌస్‌లో డిన్నర్‌ను ఏర్పాటు చేస్తారని వైట్‌హౌస్ తెలిపింది. ప్రధాని మోదీ పర్యటనతో భారత్, అమెరికాల మధ్య సంబంధాలు మరింత బలపడతాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ఇప్పటి వరకు మోదీ చాలా సార్లు అమెరికా పర్యటన వెళ్లినా ఈసారి మాత్రం ఈ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. దీనికి కారణం ఈ పర్యాటనలో భాగంగా భారత్, అమెరికాల మధ్య ఫైటర్ జెట్ ఇంజిన్‌పై మెగా డీల్ కుదరనుంది. ఈ ఒప్పందం కుదిరితే జెట్ ఫైటర్ ఇంజన్‌లను తయారు చేసే ప్రపంచంలో ఐదో సూపర్ పవర్‌గా భారత్ అవతరించనుంది. ఇప్పటి వరకు అమెరికా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్ మాత్రమే ఈ రంగంలో ఉన్నాయి. ఈ ఒప్పందం ద్వారా మోదీ ప్రభుత్వం కూడా స్వయం సమృద్ధి భారత్ కలను నెరవేర్చుకోవాలనుకుంటోంది. ఈ ఒప్పందం కుదిరితే ఆసియాలోనే జెట్ ఇంజన్లను తయారు చేస్తున్న ఏకైక దేశంగా భారత్ అవతరిస్తుంది. రష్యాలోని కొంత భాగం కూడా ఆసియా లోపలికి వచ్చినప్పటికీ. ఈ ఒప్పందానికి సంబంధించి భారత్ చాలా కాలంగా అమెరికాతో చర్చలు జరుపుతోంది. ఇప్పుడు ప్రధాని మోదీ పర్యటనలో ముద్ర వేయవచ్చని భావిస్తున్నారు. ఇప్పటి వరకు అమెరికా రక్షణ సాంకేతికతను ఎవరితోనైనా పంచుకునే ముందు వందసార్లు ఆలోచించేది. అమెరికా కూడా తన భాగస్వామ్య దేశాలతో రక్షణ సాంకేతికతను పంచుకోలేదు. అయితే అమెరికాతో జెట్ ఇంజన్లను తయారు చేసేందుకు సాంకేతికతను బదిలీ చేయాలని భారత్ పట్టుబడుతోంది. దీనికి సంబంధించి, ఫిబ్రవరిలో భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, అతని అమెరికన్ కౌంటర్ జాక్ సుల్లివన్ మధ్య చర్చలు జరిగాయి. ఇప్పుడు అమెరికా రక్షణ మంత్రి వచ్చే వారం భారత్‌కు వస్తున్నారు. ఈ ఒప్పందానికి సంబంధించి ఇరు దేశాల మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 21 నుంచి 24 వరకు అమెరికా పర్యటనలో ఉండనున్నారు. ఈ టూర్‌లో సుదీర్ఘ నిరీక్షణకు తెరపడుతుందననే చర్చ జరుగుతోంది. ఈ డీల్‌కు భారత్, అమెరికాలోని కంపెనీలను కూడా ఎంపిక చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. భారత్ నుంచి ప్రభుత్వ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ నేతృత్వంలో ఉంటుంది. అమెరికా నుంచి జనరల్ ఎలక్ట్రిక్ ఉండనుంది. ఈ రెండు కంపెనీల భాగస్వామ్యంతో భారత్‌లో ఫైటర్ జెట్ ఇంజన్లను తయారు చేయనున్నాయి. భారత్-అమెరికా మధ్య జరగనున్న అతిపెద్ద రక్షణ ఒప్పందం ఇదేనని భావిస్తున్నారు. ఈ ఒప్పందం తర్వాత ఇరు దేశాల రక్షణ రంగంలో విప్లవాత్మక మార్పులు కనిపించనున్నాయి.

## ఆరిజన్ డెయిరీ ఎండీ శేజల్ సూసైడ్ అటెంప్ట్

న్యూఢిల్లీ, జూన్ 4 :తెలంగాణ రాష్ట్రంలోని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తనను వేధిస్తున్నారంటూ గత కొంతకాలంగా ఢిల్లీలో ఆందోళన చేస్తున్న ఆరిజన్ డెయిరీ ఎండీ శేజల్ ఆత్మహత్యాయత్నం చేశారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆమె విషం తాగారు. దీంతో వెంటనే స్పందించిన తోటివారు శేజల్‌ను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి వుంది. అయితే.. దుర్గం చిన్నయ్య తనను మానసికంగా , లైంగికంగా వేధిస్తున్నారని బోడపాటి శేజల్ గత కొంతకాలంగా ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేపై జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాతి రోజు నుంచి ఢిల్లీలోని తెలంగాణ భవన్, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తమను మోసం చేశాడని, తన వద్దకు అమ్మాయిలను పంపించాలని, కోర్కెలు తీర్చాలని బెదిరిస్తున్నాడని శేజల్? కొంత కాలంగా ఆరోపిస్తున్నారు. అడిగిన డబ్బులు ఇవ్వలేదని కక్షగట్టి తప్పుడు కేసులు పెట్టించి తమను అరెస్టు చేయించాడని అంటన్నారు. బెల్లంపల్లిలో డెయిరీ ఏర్పాటుకు సహకరించినందుకుగానూ ? తన వాళ్లకు వాటా కోరడమే గాకుండా తన కోర్కెలు తీర్చాలని వేధించడంతో బ్రోకర్ల ద్వారా హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్?కే అమ్మాయిలను పంపించినట్టు శేజల్ దంపతులు గతంలో ?రోపించారు. దీనికి సంబంధించి చిన్నయ్య 91606 13141 ఫోన్ నంబర్ నుంచి అమ్మాయిలను 'ట్యాబ్లెట్' అంటూ కోడ్ లాంగ్వేజ్‌లో లో చేసిన వాట్సాప్ చాటింగ్ గా పేర్కొంటూ కొన్ని స్క్రీన్ షాట్లు, అమ్మాయిల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. హైదరాబాద్?లో నివాసం ఉండే ఆదినారాయణ గత ఏడాది ఆగస్టులో బెల్లంపల్లిలో ఆరిజిన్ డెయిరీ ప్రారంభించారు. కన్నాల శివారులో నేషనల్ హైవే 363 పక్కన బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ నిర్మాణానికి ఎమ్మెల్యే చిన్నయ్య భూమిపూజ చేశారు. యూనిట్ కోసం రెండెకరాల అసైన్డ్ భూమినీ చిన్నయ్యే ఇప్పించాడని ప్రచారం జరిగింది. బర్రెల యూనిట్లు ఇస్తామని ఆదినారాయణ, శేజల్ తమ నుంచి రూ. 3.50 లక్షల చొప్పున వసూలు చేసి మోసగించారని పలువురు పాడి రైతులు జనవరిలో నియోజకవర్గంలోని వివిధ పోలీస్? స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆదినారాయణ, శేజల్‌ను ను అరెస్ట్ చేసి ఆదిలాబాద్ జైలుకు రి తరలించారు. బెయిల్‌పై రిలీజైన వారు ఎమ్మెల్యే చిన్నయ్యపై ఆరోపణలు చేస్తూ వాట్సాప్ చాటింగ్ లిస్ట్ బయటపెట్టారు.



# బాలయ్య'తో స్పెషల్ కామెడీ ట్రాక్ ?




సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ప్రస్తుతం బాలయ్య బాబుతో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ సినిమాలో ఓ స్పెషల్ కామెడీ ట్రాక్ ఉంది. ఇప్పుడు ఈ ట్రాక్ కోసం ఓ భారీ సెట్ ను వేయడానికి ప్లాన్ చేస్తున్నారు. మరి అనిల్ రావిపూడి ఏ రేంజ్ లో ఈ కామెడీ ట్రాక్ ను డ్రైవ్ చేస్తాడో.. ఎవరితో బాలయ్య అభిమానులకు కామెడీని పండిస్తాడో చూడాలి. ఇక వచ్చే షెడ్యూల్ లో బాలయ్య – కొందరు కమెడియన్స్ కాంబినేషన్ లో వచ్చే ఈ కామెడీ ట్రాక్ ను షూట్ చేయనున్నారు. అన్నట్టు ఈ సినిమాలో శ్రీలీల బాలయ్య బాబుకి కూతురిగా నటిస్తోంది. కాగా ఈ సినిమాలో శ్రీలీల – బాలయ్య కాంబినేషన్ లో వచ్చే ఎమోషనల్ ట్రాక్ చాలా బాగుంటుందట. ఇక బాలయ్యకి విలన్ పాత్ర కోసం బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ను తీసుకున్నారు. ఏది ఏమైనా తనదైన మార్క్ టైమింగ్ తో, తన మార్క్ డైలాగ్ లతో వరుస విజయాలను అందుకుంటున్నాడు అనిల్ రావిపూడి. అందుకే, అనిల్ – బాలయ్య కలయికలో సినిమా అనగానే ఈ సినిమా పై భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి.

# ఇన్స్టాలో ఎంట్రీ ఇచ్చిన విజయ్ విలన్.!



గత కొన్నాళ్ల కితమే కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ జోసెఫ్ తన ఇన్స్టాగ్రామ్ డెబ్యూ ఇచ్చిన సంగతి తెలిసిందే. మరి అలా తాను రావడంతోనే సోషల్ మీడియాలో అనేక రికార్డ్స్ సెట్ చేయగా ఇక ఇపుడు అయితే విజయ్ విలన్, కోలీవుడ్ వెర్సటైల్ నటుడు సహా దర్శకుడు ఎస్ జే సూర్య అయితే ఇప్పుడు ఇన్స్టా లో ఎంటర్ అయ్యినట్టుగా తెలిపారు. మరి తాను ప్రస్తుతం చేస్తున్న సినిమా "బొమ్మై" రిలీజ్ ప్రమోషన్స్ లో అయితే తాను ఇన్స్టా ఖాతాని తెరిచానని అలాగే ఇప్పటివరకు ఇన్స్టాగ్రామ్ లో తన పేరుతో ఉన్న ఇతర ఫేక్ అకౌంట్స్ ని ఎంకరేజ్ చెయ్యొద్దని అయితే తాను తెలిపారు. ఇక ఎస్ జె సూర్య అయితే రీసెంట్ గానే విజయ్ నటించిన "వారిసు" లోనే ఓ కీలక పాత్ర చేసిన సంగతి తెలిసిందే. అలాగే మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ మరియు శంకర్ కాంబినేషన్ లో వస్తున్న భారీ చిత్రం "గేమ్ చేంజర్" లో ఇప్పుడు నటిస్తున్నారు.

# నాని జెట్ స్పీడ్ కి కారణం ఇదేనా?




నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం తన కెరియర్ లో 30వ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. శౌర్యువ్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎక్కువగా నాని తన కెరీర్ లో కొత్త దర్శకులతో సినిమాలు చేసి సక్సెస్ లు అందుకోవడం విశేషం. ఈ ఏడాది కూడా శ్రీకాంత్ ఒదేల దర్శకత్వంలో దసరా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ సక్సెస్ ని తన ఖాతాలో వేసుకున్నాడు. దసరాతో ఏకంగా 100 కోట్ల క్లబ్ లో చేరిపోయాడు. అలాగే దర్శకుడు గా శ్రీకాంత్ మొదటి చిత్రంతోనే అద్భుతమైన సక్సెస్ అందుకొని క్రేజీ డైరెక్టర్ గా మారిపోయారు. ఇక ఈ సినిమా రిలీజ్ కి ముందే నాని 30 చిత్రాన్ని ప్రారంభించారు. అలాగే రెగ్యులర్ షూటింగ్ కూడా స్టార్ట్ చేసేసారు. ఇదిలా ఉంటే తాజాగా ముంబైలో జరిగిన షెడ్యూల్ తో ఈ సినిమాకి సంబంధించిన మెజారిటీ షూటింగ్ కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. దీనిని వీలైనంత త్వరగా పూర్తిచేసి వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో సినిమాని సెట్స్ పైకి తీసుకెళ్లాలని నాని భావిస్తున్నారు. దానికి సంబంధించి పర్ఫెక్ట్ ప్లాన్ తో వెళ్తున్నారు. అయితే నాని కెరియర్ లో ఎన్నడు లేని విధంగా నాని 30 సినిమాని అతి తక్కువ టైంలోనే పూర్తి చేస్తున్నట్లు తెలుస్తోంది. దసరా సినిమా కోసం ఏకంగా ఏడాదిన్నర సమయం నాని వెచ్చించాడు. నిజానికి తన కెరీర్ లో ఏడాదికి రెండు నుంచి మూడు సినిమాలు రిలీజ్ చేయడం నానికి అలవాటు. కానీ ఈ రెండేళ్లలో ఇప్పటివరకు దసరా మూవీ మాత్రమే వచ్చింది. అందుకే ఆ టైమ్ ని కవర్ చేయడానికి ఈ ఏడాదిలో మరో రెండు సినిమాలు రిలీజ్ అయ్యేవిధంగా నేచురల్ స్టార్ ప్లాన్ చేసుకుంటున్నట్లు ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తున్న మాట. ఇక నాని 30 సినిమాలో సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆమె కూడా ఈ మూవీని వీలైనంత వేగంగా పూర్తి చేసి తెలుగులో నెక్స్ట్ ప్రాజెక్ట్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే పనిలో ఉన్నట్లు టాక్ నడుస్తోంది.

# విశ్వక్ సేన్ ప్లానింగ్ అదుర్స్ అబ్బా..!




యువ హీరో విశ్వక్ సేన్ తన సినిమాల కమిట్ మెంట్ తో అందరికీ షాక్ ఇస్తున్నాడు. యంగ్ హీరోల్లో దూకుడు మీద ఉన్న విశ్వక్ సేన్ తన ప్రతి సినిమా విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటున్నాడు. ముఖ్యంగా కథల సెలక్షన్స్ లో అతని క్లవర్ నెస్ అందరిని అలరిస్తుంది. యువ హీరోగా ఉంటూ ప్రయోగాలకు తాను రెడీ అంటున్నాడు. అతి తక్కువ టైం లోనే తనకు వచ్చిన మాస్ ఇమేజ్ ని వాడుకుంటూ అందుకు తగిన కథలనే సెలెక్ట్ చేసుకుంటూ వెళ్తున్నాడు విశ్వక్ సేన్. ప్రస్తుతం సెట్స్ మీద విశ్వక్ సేన్ 11వ సినిమా ఉంది. ఈ సినిమాను కృష్ణ చైతన్య డైరెక్ట్ చేస్తున్నారు. పీరియాడికల్ మూవీగా వస్తున్న ఈ సినిమా లోని విశ్వక్ సేన్ ఫస్ట్ లుక్ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసింది. కథల విషయంలోనే కాదు తన క్యారెక్టరైజేషన్ లో కూడా విశ్వక్ కొత్తగా ట్రై చేస్తున్నాడు. అక్కడే అతను ఆడియన్స్ కి దగ్గరవుతున్నాడు. కృష్ణ చైతన్య సినిమా తర్వాత ఫలక్నుమా దాస్ దాస్ కా ధంకీ సినిమా సీక్వెన్స్ లు కూడా చేయాలని ఉత్సాహంగా ఉన్నాడు విశ్వక్ సేన్. విశ్వక్ సేన్ కి మాస్ ఇమేజ్ తెచ్చిన ఫలక్నుమా దాస్ సీక్వెల్ పై అతని ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఎగ్జైటింగ్ గా ఉన్నారు. అయితే విశ్వక్ సేన్ మాత్రం ఆ సినిమాను వాయిదా వేస్తూ వచ్చాడు. ఇక రీసెంట్ గా దాస్ కా ధంకీ అంటూ మరోసారి తన డైరెక్షన్ టాలెంట్ చూపించాడు విశ్వక్ సేన్. ఈ సినిమా కూడా విశ్వక్ సేన్ డైరెక్షన్ స్టైల్ ని చూపించేలా చేసింది. అయితే తనని ఆడియన్స్ కి దగ్గర చేసిన ఈ రెండు సినిమాల సీక్వెన్స్ ల మీద పెద్ద ప్లానింగ్ తోనే ఉన్నాడు విశ్వక్ సేన్. ఇప్పటికే ఈ రెండు సినిమాల కథలు రెడీ చేసుకున్నట్టు తెలుస్తుంది. విశ్వక్ సేన్ కమిట్మెంట్.. తన సినిమాల దూకుడు చూస్తుంటే నెక్స్ట్ బిగ్ స్టార్ అతనే అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయనిపిస్తుంది. ఆల్రెడీ యూత్ ఆడియన్స్ లో తనకంటూ ఒక క్రేజ్ తెచ్చుకున్న విశ్వక్ సేన్ ఇదే ఫాం కొనసాగిస్తే మాత్రం తప్పకుండా నెక్స్ట్ లెవెల్ కి వెళ్లే ఛాన్స్ ఉంది. ఇక స్వతహాగా ఎన్.టి.ఆర్ అభిమానిని అని చెప్పుకునే విశ్వక్ సేన్ ఆ హీరో ఫ్యాన్స్ నుంచి కూడా బీభత్సమైన సపోర్ట్ అందుకుంటున్నాడు. సో ఎలాంటి సినీ నేపథ్యం లేకపోయినా సరే విశ్వక్ సేన్ తన సత్తా చాటుతూ వస్తున్నాడు. ఇదివరకు తన సినిమాల రిలీజ్ టైం ప్రమోషన్స్ లో ఏదో ఒక గొడవ జరిగేది. కానీ పెరుగుతున్న ఇమేజ్ ని దృష్టిలో ఉంచుకుని విశ్వక్ సేన్ ఆ వివాదాలకు దూరంగా ఉంటున్నాడు. మొత్తానికి విశ్వక్ సేన్ ఓ రేంజ్ లో ఫాం ని కొనసాగిస్తూ ప్రేక్షకులకు సరికొత్త సినిమా అనుభూతిని కలిగించాలని ఫిక్స్ అయ్యాడని చెప్పొచ్చు.

# గుంటూరోడ్ని ఢీకొట్టే మొనగాడు ఎవరబ్బా?



ఎస్ ఎస్ ఎంబీ 28 షూటింగ్ శర వేగంగా జరుగుతోన్న సంగతి తెలిసిందే. సూపర్ స్టార్ మహేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య తెరకెక్కుతోన్న చిత్రమిది. గుంటూరు కారం– టైటిల్ ప్రకటనతోనే పక్కా మాస్ కంటెంట్ గల చిత్రమని తేలిపోయింది. మహేష్ మాస్ ఇమేజ్ ని మించి ఈ చిత్రాన్ని గురూజీ తెరకెక్కిస్తున్నారు. త్రివిక్రమ్ మార్క్ ఎంటర్ టైగనర్ గా కనిపిస్తుంది. ఇక అతగాడి యాక్షన్ శైలి గురించి చెప్పాల్సిన పనిలేదు. భారీ యాక్షన్ సన్నివేశాల్ని తనదైన శైలిలో ఆవిష్కరిస్తారు. ప్రతీ యాక్షన్ సన్నివేశానికి ఓ కాన్సెప్ట్ ఉంటుందని అతని గత చిత్రాలే చెబుతాయి. ఈ నేపథ్యంలో గుంటూరు కారం లో అలాంటి వాటికి ఏమాత్రం కొదవడుందని గెస్ చేయొచ్చు. ఈ నేపథ్యంలో మహేష్ ని ఢీకొట్టే మొనగాడు కోసం కొన్ని నెలలుగా సెర్చ్ చేస్తున్నా? ఇంకా ఎవర్నీ ఫైనల్ చేయలేదు. మాలీవుడ్ స్టార్ పహాద్ ఫాజిల్....కోలీవుడ్ ట్యాలెంట్ విజయ్ సేతుపతి పేర్లు ప్రతి నాయకుడి పాత్రల్లో తెరపైకి వచ్చాయి. ఇద్దరు పోటా పోటీ నటులు. ఎవర్నీ తక్కువ అంచనా వేయడానికి వీలులేదు. పుష్పతో పహాద్ ఫేమస్ అయితే..అంతకు ముందే ఎంతో ఫేమస్ అయిన నటుడు విజయ్ సేతుపతి. ఈ నేపథ్యంలో వాళ్లిద్దరిలో ఎవర్నీ ఎంపిక చేయాలి? అన్న అంశం దర్శకుడికి సవాల్ గా మారిందని మీడియా కథనాలు వెడెక్కించాయి. అయితే ఇప్పుడా ఇద్దరి స్థానంలో బాలీవుడ్ నటుల్ని దించే ప్లాన్ లో ఉన్నట్లు కొత్త ప్రచారం తెరపైకి వచ్చింది. ఈనేపథ్యంలో విలన్ డెసిషన్ పెండిగ్ పడినట్లు తెలుస్తుంది. కొత్తగా బాలీవుడ్ నటుడి ఐడియా ఎవరిది? దర్శకుడిదా? హీరోదా? అని కన్ఫ్యూజన్ క్రియేట్ అవుతుంది. కోస్టార్స్ విషయంలో అప్పుడప్పుడు మహేష్ ఛాన్స్ తీసుకుంటారు. సినిమాలో ఫలానా పాత్రకి ఆ నటుడైతే బాగుంటుందని ఐడియా ఇస్తుంటారు. మహర్షి సినిమాలో స్నేహితుడి పాత్ర పోషించిన నరేష్ అలాగే ఆ ప్రాజెక్ట్ లోకి వచ్చాడు. సినిమా సక్సెస్ లో కీలక పాత్ర పోషించాడు. మరి గుంటూరు కారంలో విలన్ పాత్ర విషయమంలో ఇలాంటి డైలమా ఏదైనా! మేకర్స్–హీరో మధ్య నడుస్తుందా? అన్నది తెలియాలి.

# సార్పట్ట 2" పై ఇంట్రెస్టింగ్ అప్డేట్.!



గత లాక్ డౌన్ సమయంలో కోలీవుడ్ సినిమా నుంచి ఓటిటి లో నేరుగా వచ్చి మంచి మూవీ లవర్స్ లో మంచి టాక్ తెచ్చుకున్న చిత్రాల్లో హీరో ఆర్య మరియు అలాగే దర్శకుడు పా రంజిత్ కాంబినేషన్ లో వచ్చిన పీరియాడిక్ బాక్సింగ్ డ్రామా "సార్పట్ట" కోసం తెలిసిందే. పా రంజిత్ నుంచి వచ్చిన చిత్రాల్లో ది బెస్ట్ వర్క్ గా మంచి ఫ్యాన్స్ కూడా ఈ చిత్రానికి ఉన్నారు. మరి తెలుగు సహా తమిళ్ లో కూడా సూపర్ హిట్ అయ్యిన ఈ సినిమాకి సీక్వెల్ ని మేకర్స్ కొన్నాళ్ల కితమే అనౌన్సమెంట్ ఇవ్వగా ఇపుడు ఈ సాలిడ్ సీక్వెల్ పై అయితే ఇంట్రెస్టింగ్ అప్డేట్ తెలుస్తుంది. మరి గతంలో ఫస్ట్ పార్ట్ కోసం ఆర్య ఏదైతే ఫిట్నెస్ లో కనిపించాడో ఇప్పుడు మళ్ళీ ఈ సినిమాలో అదే బాడీ లోకి తాను మారనున్నాడట. అలాగే ఈ చిత్రం షూటింగ్ అయితే వచ్చే ఏడాది ఫస్టాఫ్ లోనే స్టార్ట్ చేయనున్నట్టుగా తెలుస్తుంది.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com